

ఏపీలో షూటింగులు చేసుకునే సినిమాలకు ప్రోత్సాహకాలు ఇస్తాం

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



బీఆర్ఎస్‌కు తోలు తప్ప కండ లేదు

సంపుటి : 03 సంచిక : 310 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, బుధవారం 24-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## గంజాయితో అల్జీమర్స్ రోగులకు చికిత్స... ఆశ్చర్యకరమైన ఫలితాలు



ఆస్ట్రేలియా పరిశోధకులు జరిపిన అధ్యయనంలో కీలక ఫలితాలు గంజాయి నూనె మైక్రోడోస్‌లతో సానుకూల మార్పులు గుర్తింపు

## బంగారం ధర మళ్లీ పెరుగుతోంది... ఎందుకంటే..



రూ.1.35 లక్షల మార్క్‌ను దాటిన 10 గ్రాముల పసిడి

అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో పెరిగిన డిమాండ్

## కెనడా కీలక నిర్ణయం.. స్టార్ట్-అప్ వీసా కార్యక్రమం నిలిపివేత



ఈ మేరకు 2026లో పైలట్ ప్రాజెక్టు ద్వారా శాశ్వత నివాసానికి కొత్త స్కీమ్ అంటూ ఐఆర్‌సీసీ ప్రకటన

# బెల్టు షాపుల కట్టడికి హర్యానా మోడల్‌పై అధ్యయనం

ఆబ్కారీ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

- ★ ఆదాయం కాదు... ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని సూచన
- ★ లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పునఃపరిశీలన
- ★ ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని ఆదేశం



అమరావతి: రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మిగతా.. 2లో



## 'చంద్రబాబుపై కేసీఆర్ మాట్లాడింది వంద శాతం కరెక్ట్'

- కూటమి ప్రభుత్వం మీద వ్యతిరేకత పెరుగుతోంది
- వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జరుగుతున్నాయి
- దళితులు వైఎస్సార్సీపీలో చేరకూడదా?..
- దళితులకు చిల్లర్ పరినా థియేటర్లో అడుగుపెట్టే అర్హత లేదా?.
- దళితులంటే అంత చిన్న చూపా చంద్రబాబు?అని గుడివాడ ఆగ్రహం వ్యక్తం

## వైఎస్ జగన్ పులివెందుల పర్యటన..

మూడు రోజుల పాటు పలు కార్యక్రమాలకు హాజరు

నేడు(మంగళవారం) పులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్భార్

ఎల్లుండి(బుధవారం) ఉదయం ఇడుపులపాయలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనలకు హాజరు

సాయంత్రం భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్భార్



తాడేపల్లి: నేటి(డిసెంబర్ 23 మంగళవారం) నుంచి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులలో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. నేడు(మంగళవారం) పులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్భార్ నిర్వహించనున్నారు. ఎల్లుండి(బుధవారం) ఉదయం ఇడుపులపాయలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనలకు హాజరుకానున్నారు. సాయంత్రం భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్భార్ నిర్వహించనున్నారు. 25న ఉదయం 8.30 గంటలకు సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకలకు హాజరు కానున్నారు. మిగతా.. 2లో



## అదానీ, అంబానీల కోసమే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారు

- రామ్ జీ చట్టాన్ని తీసుకురావడంపై సీతక్క ఫైర్
- గాంధీ పేరు తీసేసి ఆయనను మరోసారి హత్య చేశారన్న సీతక్క
- పథకాన్ని కాపాడాలని అన్ని గ్రామాల్లో తీర్మానం చేస్తామని వెల్లడి

# ప్రతి మహిళకు ఈ కార్డు చేరేలా చూడాలి

- మహాలక్ష్మి పథకంతో లాభాల్లోకి ఆర్టీసీ
- గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ పీఎఫ్ బకాయిలు రూ.1,400 కోట్లు
- మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి
- సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు కాస్మొటిక్, మెస్ చార్జీలను రెట్టింపు చేసింది
- ప్రతి మూడు నెలలకోమారు ఆ చార్జీలను చెల్లిస్తోంది
- ప్రభుత్వ సహకారం ఉన్నప్పటికీ, సంస్థ సొంతంగా ఆదాయాన్ని పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్: మహాలక్ష్మి పథకం వల్ల ప్రజా రవాణా సంస్థ లాభాల్లోకి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు కాస్మొటిక్, మెస్ చార్జీలను రెట్టింపు చేసిందని, ప్రతి మూడు నెలలకోమారు ఆ చార్జీలను చెల్లిస్తోందని వెల్లడించారు. ప్రజాభవన్‌లో ఆర్టీ సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రవాణాశాఖ జేటీసీలు, ఎంజేపీ కార్యదర్శి మిగతా.. 2లో

## చంద్రబాబును ఓసారి గురువు అంటారు, మరోసారి కాదంటారు



రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు విమర్శ

- చంద్రబాబు మీ గురువు అని మేం అంటే రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేస్తాడన్న హరీశ్ రావు
- మొన్న వెంకయ్యతో స్వయంగా చంద్రబాబే తన గురువు అని అంగీకరించాడని వెల్లడి
- ఓసారి దేవత అంటారు, మరోసారి బలిదేవత అంటారని విమర్శ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువు అని అంటే ఆయన తమపై విమర్శలు చేస్తారని, కానీ మొన్న మాజీ ఉపరాష్ట్రపతిని కలిసి చంద్రబాబే తన గురువు అని చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఒకసారి చంద్రబాబు నీ గురువు అంటే మిగతా.. 2లో

## ఘోర బస్సు ప్రమాదం..

15 మంది దుర్మరణం

- సెంట్రల్ జావా ప్రాంతంలో ఈ తెల్లవారుజామున ఘటన
- మరో 19 మందికి తీవ్ర గాయాలు
- నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను ఢీకొట్టి బస్సు బోల్తా



ఇండోనేషియా: ఇండోనేషియాలోని సెంట్రల్ జావా ప్రాంతంలో ఈ తెల్లవారుజామున పెను విషాదం చోటుచేసుకుంది. సెమరాంగ్ నగరంలోని క్రాప్యాక్ టోల్ గేట్ వద్ద ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు.స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మిగతా.. 2లో

## 'శాంతి' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం..

- అణురంగంలో ఇక ప్రైవేట్ భాగస్వామ్యం
- ఈ మేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేసిన కేంద్రం
- ఈ బిల్లు ద్వారా అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమం
- 1962 నాటి అణుశక్తి చట్టం, 2010 నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాల రద్దు





ఢిల్లీ: సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. ఈ మేరకు కేంద్రం తాజాగా ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మిగతా.. 2లో



## తెలంగాణను వణికిస్తున్న చలి...

- పలుచోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు!
- తెలంగాణను కమ్మేసిన తీవ్రమైన చలిగాలులు
- సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 5 డిగ్రీల ఉష్ణోగ్రత
- 17 జిల్లాల్లో 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

# తెలంగాణను వణికిస్తున్న చలి...

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని చలిగాలులు వణికిస్తున్నాయి. సోమవారం పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో రాష్ట్రంలోనే అత్యల్పంగా 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం రెడ్డిపల్లెలో 6.9 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు గాను 17 జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి.కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో 7, ఆదిలాబాద్ జిల్లా అర్లిలో 8.3, వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్‌లో 8.7, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 9.5, కామారెడ్డిలో 9.7 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, ఆదిలాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంది.ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (×వీణ) ఏడు జిల్లాలకు కోల్డ్ వేవ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో డిసెంబర్ 26 వరకు కనిష్ఠ ఉష్ణోగ్రతలు 5 నుంచి 10 డిగ్రీల మధ్య ఉండే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు హైదరాబాద్, హనుమకొండ, కరీంనగర్, వరంగల్‌తో సహా 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక్కడ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీల మధ్య ఉండొచ్చని అంచనా వేసింది. రానున్న 24 గంటల్లో హైదరాబాద్‌లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం వేళ పొగమంచు కురిసే అవకాశం ఉందని, గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 28, 13 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ బులెటిన్‌లో పేర్కొంది.

# ప్రతి మహిళకు ఈ కార్డు చేరేలా చూడాలి

మొదటి పేజి తరువాయి

ఎంజేపీ కార్యదర్శి సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఆర్టీసీని బలోపేతం చేసేందుకు, కార్మికులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. సంస్థకు కొత్త బస్సులను సమకూర్చుతున్నట్టు పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారం ఉన్నప్పటికీ, సంస్థ సొంతంగా ఆదాయాన్ని పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని, మహిళా సాధికారతకు ఇది దోహదం చేస్తోందని వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ పీఎఫ్ బకాయిలు రూ.1,400 కోట్లు పేరుకుపోగా, తమ ప్రభుత్వం వచ్చాక ఆ మొత్తాన్ని రూ.660 కోట్లకు తగ్గించామని, సీసీఎస్ బకాయిలను రూ.600 కోట్ల నుంచి రూ.373 కోట్లకు తగ్గించామని తెలిపారు. ఉచిత ప్రయాణాల కోసం ప్రయాణికులకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని ప్రత్యేక కార్డులు రూపొందించి పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి మహిళకు ఈ కార్డు చేరేలా చూడాలని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరుగుతున్నందున, తదనుగుణంగా ఛార్జింగ్ స్టేషన్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. గురుకులాలకు సొంత భవనాలను కార్పొరేట్ స్థాయిలో నిర్మిస్తున్నట్టు భట్టి వెల్లడించారు.అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టుల భర్తీకి అనుమతి ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. రెగ్యులర్ కండక్టర్ పోస్టుల భర్తీకి, చీఫ్ ఎకౌంట్ ఆఫీసర్ పోస్టులకు కూడా అనుమతి ఇవ్వాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్సుల జారీకి సంబంధించి యూజర్ ఛార్జీల వసూలుకు అనుమతి ఇవ్వాలని కోరారు.రవాణాశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం కొత్త వాహనాలు, పన్ను వసూళ్లకు టాబ్స్ మంజూరు చేయాలని కోరారు.

# ఘోర బస్సు ప్రమాదం..

మొదటి పేజి తరువాయి

ప్రమాద సమయంలో బస్సు అత్యంత వేగంగా వెళ్తోంది. క్రాప్యాక్ టోల్ ఎగ్జిట్ కూడలి వద్దకు రాగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు డివైడర్‌ను బలంగా ఢీకొట్టి బోల్తా పడింది. సమాచారం అందిన వెంటనే 'సెమరాంగ్ సెర్చ్ అండ్ రెస్క్యూ' బృందాలు రంగంలోకి దిగాయి. అయితే, బస్సు బోల్తా పడటం, కిటికీ అద్దాలు పగిలి లోపల అడ్డుగా ఉండటంతో సహాయక చర్యలు కష్టంగా మారాయని అధికారులు తెలిపారు."చాలామంది బాధితులు బస్సు లోపలే ఇరుక్కుపోయారు. లోపలికి వెళ్లే మార్గం మూసుకుపోవడంతో గ్లాసులను తొలగించి, అతి జాగ్రత్తగా బాధితులను బయటకు తీయాల్సి వచ్చింది" అని పేర్కొన్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు పూర్తయ్యాయని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని స్థానిక ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

# బెల్టు షాపుల కట్టడికి హర్యానా మోడల్‌పై అధ్యయనం

మొదటి పేజి తరువాయి

బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేయాలని నిర్దేశించారు.సచివాలయంలో సోమవారం నాడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు. అనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హర్యానాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా... మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

## పెరిగిన మద్యం విక్రయాలు

అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు...రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 202526 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని... ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికారులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని అధికారులు చెప్పారు.

## 35 శాతం డిజిటల్ చెల్లింపులు

మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 4047 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో... బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు.

# చంద్రబాబును ఓసారి గురువు అంటారు, మరోసారి కాదంటారు

మొదటి పేజి తరువాయి

ఒకసారి చంద్రబాబు నీ గురువు అంటే ఆగ్రహం వ్యక్తం చేస్తావు, మరోసారి తానే స్వయంగా నా గురువు అని అంగీకరిస్తాడని, దేవత అంటారు, బలిదేవత అంటారని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి విమర్శలు చేయడంపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడారని అన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి సాధించిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అద్భుత ఆర్థిక ప్రగతి సాధించిందని అన్నారు.జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలో రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా కేసీఆర్ నిలిపారని అన్నారు. మూడు రెట్ల జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం పెరిగిందని వెల్లడించారు. కానీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి అయి రెండేళ్లైనా ఇంకా ప్రిపేర్ కాకుండా సభకు వస్తున్నారని విమర్శించారు. ఆయన సగం సగం ప్రెస్ మీట్లు పెట్టి పరువు తీస్తున్నారని అన్నారు.కేసీఆర్ నిన్న ప్రెస్ మీట్ పెట్టిన కాసేపటికే రేవంత్ రెడ్డి తన ఇంట్లోనే మీడియాతో చిట్‌చాట్ పెట్టారని అన్నారు. దీనితోనే ఆయనది ఎంత మరుగుజ్జు మనస్తత్వమో వెల్లడవుతోందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక అరాచకత్వం పెరిగిందని రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని అన్నారు. రాజకీయాల కోసం రాష్ట్రం పరువు తీయవద్దని కోరారు.సొంత పార్టీ నాయకులనే తొక్కుకుంటూ ఎదిగినట్లు రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని హరీశ్ రావు అన్నారు. రూ.50 కోట్లు పెట్టి రేవంత్ రెడ్డి పీసీసీ పదవిని కొనుగోలు చేసినట్లు గతంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారని గుర్తు చేశారు.

# మరాఠా రాజకీయాల్లో కీలక మలుపు

ముంబై: ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో మరాఠా రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రెండు దశాబ్దాలుగా ఎడమొహం, పెడమొహంగా ఉన్న ఠాక్రే సోదరులు చేతులు కలిపేందుకు సిద్ధమయ్యారు. కలిసికట్టుగా ముంబై ఎన్నికల బరిలోనే నిలిచేందుకు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ముందడుగు పడిందని, ఏ క్షణమైనా అధికారిక ప్రకటన వెలువడే అవకాశముందని వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే మున్ముందు ముంబై రాజకీయాలు మరింత రసవత్తరంగా ఉంటాయి... ముంబై రాజకీయాలు అనగానే ముందుగానే ఠాక్రే కుటుంబం గుర్తుకు వస్తుంది. మరాఠా పులిగా పేరొందిన బాల్ ఠాక్రే మహారాష్ట్రలో రాజకీయాలను శాసించారు. ఆయన తర్వాత శివసేన పార్టీ చాలా ఆటుపోట్లు ఎదుర్కొంది. ప్రస్తుతం రెండు పార్టీలుగా కొనసాగుతోంది. శివసేన పార్టీని ఏక్‌నాథ్ షిండే దక్కించుకోవడంతో బాల్ ఠాక్రే కుమారుడు ఉద్ధవ్ ఠాక్రే.. శివసేన(యూబీటీ) పేరుతో పార్టీని నడుపుతున్నారు. శివసేను చీల్చి బీజేపీతో ఏక్‌నాథ్ షిండే చేతులు కలపడంతో మహారాష్ట్ర రాజకీయాలు ఎన్నో మలుపు తిరిగాయి. ఈ క్రమంతో ఉద్ధవ్ ఠాక్రేపై సానుభూతి పెరిగింది. రెండు దశాబ్దాల వైరాన్ని వీడి రాజ్‌ఠాక్రే తన సోదరుడి చెంతకు వచ్చారు. కష్టకాలంలో సోదరుడికి అండగా నిలిచారు.ముంబై సహా 29 కార్పొరేషన్లకు జనవరి 15న జరగనున్న ఎన్నికల్లో కలిసికట్టుగా బరిలోకి దిగాలని ఠాక్రే సోదరులు నిర్ణయించారు. ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు కూడా జరిపాయి. చర్చలు ఫలించాయని, సీట్ల పంపిణీపై స్పష్టత వచ్చిందని ఇరు పార్టీల నేతలు చెబుతున్నారు. ముఖ్యంగా బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికల్లో.. శరద్‌పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా తమ రెండు పార్టీల అభ్యర్థులనే పోటీకి దించాలని ఉద్ధవ్, రాజ్ ఠాక్రే నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు పూర్తయిందని, అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని తెలుస్తోంది.బీఎంసీలో మొత్తం 227 వార్డులుండగా.. శివసేన (యూబీటీ) 157, మహారాష్ట్ర నవనిర్మాణ సేన 70 స్థానాల్లో పోటీకి చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. ఒకవేళ శరద్ పవార్ పార్టీకి ఇవ్వాల్సివస్తే ఉద్ధవ్ పార్టీ నుంచి 15 సీట్లు కేటాయిస్తారని చెబుతున్నారు.

# కర్ణాటకలో సీఎం మార్పును డిసైడ్ చేసేది ఆయనే

కర్ణాటక: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరదించేలా సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర సీఎం మార్పు రగడపై అగ్రనేత నేత రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికే తామంతా కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన సొంతూరు మైసూరులో ఆయన మీడియాతో మాట్లాడారు.సీఎం మార్పుపై మీడియా పదేపదే చర్చించడంపై సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. "ఈ విషయంపై ఇన్ని ప్రశ్నలు ఎందుకు? నేను ఇప్పటికే శాసనసభలో దీని గురించి మాట్లాడాను. మళ్ళీ చర్చ అనవసరం" అని అన్నారు. తాను పూర్తికాలం సీఎంగా కొనసాగుతానని ఇటీవల అసెంబ్లీ వేదికగా ప్రకటించిన సిద్ధరామయ్య, తాజా వ్యాఖ్యలతో బంతిని అధిష్ఠానం కోర్టులోకి నెట్టారు.గతవారం మంత్రి కేఎన్ రాజన్న, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ అయిన విషయంపై అడిగిన ప్రశ్నకు సిద్ధరామయ్య స్పందిస్తూ.. "డీకే శివకుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు. ఆయన్ను కలవడంలో తప్పేముంది?" అని ప్రశ్నించారు.మరోవైపు, సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య ఆధిపత్య పోరుపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానానికి ఈ సమస్యను పరిష్కరించే సత్తా లేదని ఎద్దేవా చేస్తోంది. ఈ వారంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు వెళ్లనుండటం, శనివారం జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి సిద్ధరామయ్యకు ఆహ్వానం అందే అవకాశం ఉండటంతో.. కర్ణాటక రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# చెక్ డ్యామ్‌లు కూలిన ఘటనలపై తెలంగాణ సర్కార్ సీరియ

హైదరాబాద్: వరుస చెక్ డ్యామ్ కూలిన ఘటనలపై తెలంగాణ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రమాదాలపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ప్రకృతి వైపరీత్యమా, మానవ తప్పిద్దమా? అనే అంశం పై రిపోర్ట్ ఆధారంగా చర్యలు చేపట్టనున్నారు. పెద్దపల్లి జిల్లా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో చెక్ డ్యామ్‌లో కూలిన ఘటనపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలిపోయిన చెక్ డ్యామ్‌లపై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. నాసి రక నిర్మాణం లేదా నాణ్యతలేమి తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కావాలనే ధ్వంసం చేసినట్లు నిర్ధారణ అయితే కఠిన శిక్షలు తప్పవన్నారు. ఘటనను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకున్నట్టు మంత్రి స్పష్టం చేశారు.విచారణను వేగవంతం చేయాలని విజిలెన్స్ శాఖను ఆదేశించారు. బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు మేలు చేసే చెక్ డ్యామ్‌లను ధ్వంసం చేస్తే ఊరుకోమన్న మంత్రి.. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలను సహించబోమన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ

హైదరాబాద్: విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం ణూ ఖరారు చేస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రూపొందించిన ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆమోదం తెలిపారు. బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న ధరల సూచి ఆధారంగా ప్రతి సంవత్సరం జనవరి, జులై నెలలో డియర్ నెస్ అలవెన్స్ (ణూ)/డియర్ నెస్ రిలీఫ్ (ణ=) ను సమీక్షిస్తూ విడుదల చేస్తారు.ూాఁజవతీఁంవఎవత్అందులో భాగంగా ఈ సంవత్సరం 1-7-2025 నుంచి అమలయ్యేలా ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు డిఏ/డిఆర్ ను 17.651 శాతంగా ఖరారు చేశారు. తాజా ఉత్తర్వులతో విద్యుత్ సంస్థల పరిధిలోనికి 71,387 వేల మంది ఉద్యోగులు, ఆర్టిజెన్లు, పెన్షనర్లు లబ్ది పొందనున్నారు. పెంచిన డీఏ ప్రకారం టీజీ ట్రాన్స్ కోలో 3,036 మంది ఉద్యోగులకు, 3,769 మంది ఆర్టిజన్లకు, 2,446 మంది పెన్షనర్లకు మొత్తంగా 9,251 మందికి లబ్ది చేకూరనుంది.జెన్ కో విషయానికి వస్తే 6,913 మంది ఉద్యోగులకు 3,583 మంది ఆర్టిజన్లకు, 3,579 మంది పెన్షనర్లకు లబ్ధి జరగనుంది. ఎస్పీడీసీఎల్ లో 11,957 మంది ఉద్యోగులకు 8,244 మంది ఆర్టిజన్లకు, 8,244 మంది పెన్షనర్లకు లబ్ధి కలగనుంది. ఎన్పీడీసీఎల్ పరిధిలో 9,728 మంది ఉద్యోగులకు 3,465 మంది ఆర్టిజన్లకు, 6,115 మంది పెన్షనర్లకు లబ్ధి జరగనుంది. మొత్తంగా ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లు కలిపి 71,387 మందికి లబ్ధి చేకూరనుంది.

# అమరావతిలో కల్చరల్ సెంటర్... సీఆర్డీఏ సమావేశంలో కీలక నిర్ణయం

అమరావతి: రాజధాని అమరావతిలో రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఒక ఆధునిక కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. దీని కోసం వెంటనే అనువైన భూమిని గుర్తించాలని సూచించారు. నేడు సచివాలయంలో జరిగిన 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి, పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా రాజధాని అభివృద్ధి పనులపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు అమరావతిలో ఒక వేదిక ఉండాలి. రాష్ట్ర సంస్కృతికి అద్దంపట్టేలా కల్చరల్ సెంటర్ నిర్మాణం చేపట్టాలి. నిర్దేశిత గడువులోగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి. భూములిచ్చిన రైతులకు కేటాయించిన ప్లాట్ల వద్ద పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. వారి సమస్యలను ఏమాత్రం జాప్యం చేయకుండా పరిష్కరించాలి," అని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలోని అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేసి, పర్యాటకులను ఆకర్షించేలా పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు.

56వ సీఆర్డీఏ అథారిటీ ఆమోదించిన అంశాలు

అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ 2 ఎకరాల పరిధిలో రూ.103.96 కోట్లతో రీసెర్చ్ సెంటర్, అఖిల భారత సర్వీసు అధికారుల భవనాలకు అదనపు సౌకర్యాల కల్పనకు రూ.109 కోట్ల కేటాయింపు. శాఖమూరు గ్రామంలో 23 ఎకరాల్లో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భవనాల నిర్మాణం.c హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు తుళ్లూరులో 6 ఎకరాలు కేటాయింపు. 8400 క్యూసెక్కుల కెపాసిటీతో రూ.444 కోట్లతో ఫ్లడ్ పంపింగ్ స్టేషన్ ఏర్పాటు. ఎల్పీఎస్ జోన్-8లో లే-అవుట్ల అభివృద్ధికి రూ.1358 కోట్లు కేటాయింపు.

# ఏపీలో షూటింగులు చేసుకునే సినిమాలకు ప్రోత్సాహకాలు ఇస్తాం

టాలీవుడ్ కి ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఉగాది నాటికి నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దీనికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే కీలక సమావేశం నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. తొలుత సినిమాటోగ్రఫీ, హోంశాఖల నేతృత్వంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని... ఏపీలో షూటింగులు, సినిమా టికెట్ రేట్లు, హై బడ్జెట్ సినిమాల టికెట్ ధరలపై చర్చిస్తామని చెప్పారు. ఆ సమావేశం అనంతరం సినీ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశాలకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఏపీలో షూటింగ్ చేసుకునే సినిమాలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు.

# బీఆర్ఎస్‌కు తోలు తప్ప కండ లేదు

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, ఆ పార్టీకి తోలు తప్ప కండ లేదని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. ఆ పార్టీ కండ కరిగిపోయిందని గ్రహించిన తర్వాతే కేసీఆర్ తన రాజకీయ మనుగడ కోసం ఇప్పుడు బయటకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలతో కలిసి మాట్లాడుతూ బీఆర్ఎస్ పతనానికి కుటుంబ రాజకీయాలే కారణమని చెప్పారు. 'కొడుకు, అల్లుడు వ్యవహారశైలి వల్లే ప్రజల్లో ఆదరణ తగ్గిందని కేసీఆర్‌కు ఆలస్యంగా అర్థమైంది.

# గంజాయితో అల్జీమర్స్ రోగులకు చికిత్స... ఆశ్చర్యకరమైన ఫలితాలు

ఢిల్లీ: తీవ్రమైన మతిమరుపు వ్యాధి అల్జీమర్స్‌తో బాధపడుతున్న వారికి ఒక శుభవార్త. ఈ వ్యాధి కారణంగా క్షీణించే జ్ఞాపకశక్తిని, మేధో సామర్థ్యాన్ని గంజాయి ఆధారిత ఔషధం అడ్డుకుంటున్నట్లు ఒక చిన్న అధ్యయనంలో తేలింది. తక్కువ మోతాదులో (మైక్రోడోస్) ూఎజ-రిచ్ గంజాయి నూనెను వాడటం వల్ల రోగులలో వ్యాధి లక్షణాలు ముదరకుండా నిలిచిపోయినట్లు ఆస్ట్రేలియా పరిశోధకులు గుర్తించారు. ఆస్ట్రేలియాలోని కర్టిన్ యూనివర్సిటీ, పెరాన్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు సంయుక్తంగా ఈ క్లినికల్ ట్రయల్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా, 60 నుంచి 85 ఏళ్ల మధ్య వయసున్న 54 మంది అల్జీమర్స్ రోగులను ఎంపిక చేసుకున్నారు. వారిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి 14 వారాల పాటు రోజూ 5ఎస్ర గంజాయి నూనె ఇచ్చారు. మరో బృందానికి ఎటువంటి ఔషధం లేని ప్లేసిబో అందించారు.14 వారాల తర్వాత ఫలితాలను పరిశీలించగా, ప్లేసిబో తీసుకున్న రోగుల జ్ఞాపకశక్తి గణనీయంగా క్షీణించింది. అయితే, గంజాయి నూనె తీసుకున్న వారిలో మాత్రం మేధో సామర్థ్యం స్థిరంగా ఉన్నట్లు, ఎలాంటి క్షీణత కనిపించలేదని పరిశోధకులు తెలిపారు. ఈ ఔషధం వల్ల వికారం, తల తిరగడం వంటి స్వల్ప దుష్ప్రభావాలు మాత్రమే కనిపించాయని, ఇది సురక్షితమైన చికిత్సా విధానంగా నిరూపితమైందని అధ్యయనానికి నేతృత్వం వహించిన అసోసియేట్ ప్రొఫెసర్ మైఖేల్ ఆర్కిలో పేర్కొన్నారు.ప్రస్తుతం అల్జీమర్స్‌కు అందుబాటులో ఉన్న చికిత్సలు పరిమితంగానే పనిచేస్తున్నాయని, వాటితో దుష్ప్రభావాలు కూడా ఎక్కువేనని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఈ తాజా ఫలితాలు కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయని, వీటిని నిర్ధారించేందుకు భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో అధ్యయనాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అధ్యయన వివరాలు "జర్నల్ ఆఫ్ అల్జీమర్స్ డిసీజ్"లో ప్రచురితమయ్యాయి.

# బంగారం ధర మళ్లీ పెరుగుతోంది... ఎందుకంటే..

ఢిల్లీ: బంగారం ధరలు మరోసారి ఆకాశాన్నంటాయి. సోమవారం దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధరలు సరికొత్త జీవనకాల గరిష్ఠాలను తాకాయి. సురక్షితమైన పెట్టుబడిగా బంగారానికి డిమాండ్ పెరగడంతో ధరలు పరుగులు పెట్టాయి. ఎంసీఎక్స్ (వీజఞ) మార్కెట్‌లో 10 గ్రాముల బంగారం ఫ్యూచర్స్ ధర 1.21 శాతం పెరిగి రూ.1,35,824 వద్ద ఆల్ టైమ్ రికార్డును నమోదు చేసింది.అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 4,383.73 డాలర్లకు చేరి సరికొత్త రికార్డు సృష్టించింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలు, డాలర్ బలహీనపడటం, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, వాణిజ్య ఉద్రిక్తతలు బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు.ఈ ఏడాదిలో ఇప్పటివరకు బంగారం ధర ఏకంగా 67 శాతం పెరిగింది. 1979 తర్వాత ఒకే సంవత్సరంలో పసిడి ధర ఈ స్థాయిలో పెరగడం ఇదే మొదటిసారి. ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం కూడా ధరల పెరుగుదలకు దోహదపడుతోంది.బంగారం బాటలోనే వెండి కూడా పరుగులు పెడుతోంది. ఎంసీఎక్స్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,13,999కి చేరి రికార్డు సృష్టించింది. అయితే, ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో మాత్రం లాభాల స్వీకరణ కారణంగా వెండి ధర స్వల్పంగా తగ్గింది.నిపుణుల అంచనాల ప్రకారం, స్వల్పకాలంలో బంగారం ధరల్లో ఒడుదొడుకులు కొనసాగవచ్చు. అయితే, 2026 ప్రారంభం నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,000 నుంచి రూ.1,45,000 స్థాయికి చేరే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం ముంబై, ఢిల్లీ, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సుమారుగా రూ.1,34,270గా ఉంది.

# కెనడా కీలక నిర్ణయం.. స్టార్ట్-అప్ వీసా కార్యక్రమం నిలిపివేత

ఢిల్లీ: కెనడా తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. తన స్టార్ట్-అప్ వీసా కార్యక్రమాన్ని నిలిపివేసింది. ఆ స్థానంలో, తమ దేశంలో వ్యాపారాలు ప్రారంభించే విదేశీయుల కోసం కొత్త పథకాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ మేరకు 2026లో పైలట్ ప్రాజెక్టు ద్వారా శాశ్వత నివాసానికి కొత్త పథకాన్ని ప్రవేశపెడుతుందని ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజెన్‌షిప్ కెనడా తెలిపింది. స్టార్ట్-అప్ వీసా దరఖాస్తుదారులకు అందుబాటులో ఉన్న ఐచ్ఛిక వర్క్ పర్మిట్ కోసం దరఖాస్తులను ఇకపై అంగీకరించబోమని ఐఆర్‌సీసీ ఇప్పటికే ప్రకటించింది. ఇప్పటికే కెనడాలో ఉన్న తమ ప్రస్తుత ఎస్‌యూవీ వర్క్ పర్మిట్‌ను పొడిగించాలని కోరుకునే దరఖాస్తుదారులకు మాత్రమే మినహాయింపు ఉంటుందని వెల్లడించింది. ఈ నెల 31 రాత్రి 11.59 గంటలకు కొత్త స్టార్ట్-అప్ వీసా దరఖాస్తులను అంగీకరించడం నిలిపివేస్తామని కూడా డిపార్ట్‌మెంట్ స్పష్టం చేసింది.అయితే, కొత్త పైలట్ ప్రాజెక్టు ప్రస్తుత స్టార్ట్-అప్ వీసా ప్రోగ్రామ్ కు ఎలా భిన్నంగా ఉంటుందో ఐఆర్‌సీసీ ఇంకా వెల్లడించలేదు. కానీ, కొత్త పథకం కెనడా దీర్ఘకాలిక ఇమ్మిగ్రేషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పేర్కొంది.

# 'చంద్రబాబుపై కేసీఆర్ మాట్లాడింది వంద శాతం కరెక్ట్'

విశాఖపట్నం: కూటమి ప్రభుత్వం మీద వ్యతిరేకత పెరుగుతోందని.. అందుకే వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జరుగుతున్నాయని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. వైఎస్సార్‌సీపీలోకి భారీ చేరికల కార్యక్రమం జరిగింది. అయితే ఆ సమయంలో అనుమతులు నిరాకరణ పేరుతో వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఏరినా సిబ్బంది తాళం వేశారు. ఈ పరిణామాలపై స్పందిస్తూ ఆయన కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రభుత్వం మీద వ్యతిరేకతతో పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జరుగుతున్నాయి. అనుమతి తీసుకున్న తర్వాత చిల్డ్రన్ ఏరియా థియేటర్ ఇవ్వకపోవడాన్ని ఖండిస్తున్నాం. దళితులు వైఎస్సార్సీపీలో చేరకూడదా?.. దళితులకు చిల్డ్రన్ ఏరినా థియేటర్లో అడుగుపెట్టే అర్హత లేదా?. దళితులంటే అంత చిన్న చూపా చంద్రబాబు? అని గుడివాడ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ అంటే కూటమి నేతల భయపడుతున్నారని.. చంద్రబాబు లోకేష్, టీడీపీ బచ్చాలు ఎందుకు పనికిరారని అన్నారాయన. చంద్రబాబు కోసం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను గుడివాడ అమర్నాథ్ సమర్థించారు. "కేసీఆర్ ఎన్నడూ అబద్ధాలు మాట్లాడలేదు. అందుకే ఆయన అంత పెద్ద నేత అయ్యారు. చంద్రబాబుపై ఆయన చేసిన వ్యాఖ్యలను నేను పూర్తిగా ఏకీభవిస్తున్నా. ప్రభుత్వంలో ఉండి ప్రజల కోసం ఆలోచించాలి.. కొడుకు, కుటుంబం కోసం కాదు" అని అన్నారాయన. అంతకు ముందు.. చేరికల కార్యక్రమం సమయంలో ఆఖరి నిమిషంలో వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఏరినా సిబ్బంది అనుమతి నిరాకరిస్తూ గేటుకు తాళం వేశారు. ఈ క్రమంలో గేటు ముందు వైఎస్సార్‌సీపీ నేతలు ధర్నాకు దిగారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. దీంతో పరిస్థితి స్వల్ప ఉద్రిక్తంగా మారింది. కూటమి నేతల ఒత్తిడితోనే అనుమతి నిరాకరించారని.. వైఎస్సార్‌సీపీ చేరికలను చూసి కూటమి నేతల భయపడుతున్నారని.. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వైఎస్సార్‌సీపీ నేత కేకే రాజు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.కేసీఆర్ ఏమన్నారంటే.. చంద్రబాబు మాటలు విని.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసింది. పాలమూరులో చెరువులను బాగు చేయాలని కేంద్రానికి మేం అధికారంలో ఉన్నప్పుడు లేఖలు రాశాం. అయితే.. చంద్రబాబు మాటలు విని కేంద్రం అన్యాయం చేసింది. కనీసం పట్టించుకోలేదు. బీజేపీ పాలకులు శనిలా దాపురించారు.

# అదానీ, అంబానీల కోసమే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారు

హైదరాబాద్: జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడంపై విపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా తెలంగాణ మంత్రి సీతక్క ఈ అంశంపై మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టానికి కేంద్రం మహాత్మా గాంధీ పేరును తీసేసి, ఆయనను మరోసారి హత్య చేసిందని అన్నారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అదానీ, అంబానీల మైనింగ్ తవ్వకాలకు కూలీలను సరఫరా చేసేందుకే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని సీతక్క మండిపడ్డారు. ఈ చట్టాన్ని రక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడాలని అన్ని గ్రామాల్లో తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఈ నెల 27 లేదా 28 తేదీలో ర్యాలీలు నిర్వహిస్తామని చెప్పారు. వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించేందుకు, వలసలను అరికట్టేందుకు గత యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే... ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి ఉరి వేసిందని దుయ్యబట్టారు.

# వైఎస్ జగన్ పులివెందుల పర్యటన..

23.12.2025(మంగళవారం) షెడ్యూల్:

సాయంత్రం 4 గంటలకు పులివెందుల చేరుకుని భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు.

24.12.2025(బుధవారం) షెడ్యూల్:

ఉదయం 10.30 గంటలకు పులివెందుల నుంచి ఇడుపులపాయ చేరుకుని ప్రేయర్ హాల్‌లో జరిగే క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు ఇడుపులపాయ నుంచి పులివెందుల బయలుదేరి వెళ్ళి భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడ నివాసంలో బస చేస్తారు

25.12.2025(గురువారం) షెడ్యూల్:

ఉదయం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు, ఆ తర్వాత 10.30 గంటలకు పులివెందుల నుంచి తిరుగు పయనమవుతారు.

# 'శాంతి' బిల్లుకురాష్ట్రపతి ఆమోదం..

దీంతో ఈ బిల్లు ద్వారా అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమమైంది. శాంతి బిల్లు పౌర అణు రంగాన్ని నియంత్రించే ప్రస్తుత చట్టాలన్నింటినీ కలిపి ప్రైవేట్ కంపెనీలకు అవకాశం కల్పిస్తుంది. ఇది 1962 నాటి అణుశక్తి చట్టం, 2010 నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాలను రద్దు చేసింది. ఇక, కొత్త చట్టం ప్రకారం ప్రైవేట్ కంపెనీలు, జాయింట్ వెంచర్లు ప్రభుత్వం లైసెన్స్‌కు లోబడి అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు. అలాగే సొంతం చేసుకోవచ్చు, నిర్వహించవచ్చు, తొలగించవచ్చు కూడా. అయితే, అదే సమయంలో వ్యూహాత్మక, సున్నితమైన కార్యకలాపాలు రాష్ట్ర నియంత్రణలోనే ఉంటాయని బిల్లు స్పష్టం చేస్తుంది. యురేనియం, థోరియం తవ్వకం, ఐసోటోపిక్ విభజన, ఖర్చు చేసిన ఇంధనాన్ని తిరిగి ప్రాసెస్ చేయడం, అధిక స్థాయి రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ, భారీ నీటి ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలు ప్రత్యేకంగా నిర్వహిస్తూనే ఉంటాయి.శాంతి బిల్లు అమలు భారతదేశ పౌర అణు చట్టంలో కీలక పాత్ర పోషించనుంది.

## స్టార్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు







**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల పట్టణంలోని స్టార్ కిడ్స్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రిన్సిపల్ కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు చిన్నారులు ప్రదర్శించిన క్రీస్తు పుట్టుక స్కిట్ నాటిక నృత్య ఆటపాటలతో ప్రదర్శన సంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి క్రిస్మస్ తాత చిన్నారులతో కలిసి తెగ సందడి చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియా సాహిత్య గాయత్రి లహరి స్వప్న రహేన శాంతి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యేసు బోధనలు ప్రజా విముక్తి మార్గదర్శకం

సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు








**పుల్లల చెరువు డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం ముటుకుల సిద్ధార్థ హైస్కూల్ లో మంగళవారం కరస్పాండెంట్ మానుకొండ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాస్టర్ జన్నపోగు విజయ్ కుమార్ హాజరై ప్రత్యేక ప్రసంగం అందించారు. క్రిస్మస్ ఆవిర్భావం, యేసు క్రీస్తు జనన మహిమ, ఆయన ప్రేమ సందేశం మరియు మానవతా విలువలను ఆయన సందేశాత్మకంగా వివరించారు. యేసు జననం ప్రపంచానికి శాంతి, ప్రేమ, సేవ అనే మౌలిక విలువలను అందించిందని, క్రిస్మస్ పండుగ అసలు భావం ప్రేమ, క్షమ, భరోసా, సమానత్వమని ఆయన స్పష్టం చేశారు.సిద్ధార్ద హై స్కూల్ సిబ్బంది సెమీ క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డినీ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యేసు బోధనలు ప్రజా విముక్తి మార్గదర్శకం....గుజ్జుల గౌరీశ్వర నాయుడు..



**నందికొట్కూరు డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మతపరమైన వేడుకకే పరిమితం కాకుండా ప్రజా ఉద్యమ వేదికగా, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక సేవకులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ, యేసు క్రీస్తు బోధనలు రాజుల పక్షాన కాకుండా పేదలు, అణచివేయబడిన వర్గాల పక్షాన నిలిచిన విప్లవాత్మక మార్గమని అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం, అణచివేతకు గురైన వారికి ధైర్యం, నలిగిన వర్గాలకు న్యాయం చేయాలన్న యేసు సందేశం నేటి ప్రజా ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కేక్ కట్ కార్యక్రమం కేవలం పండుగ ఆనందం కోసం కాదని, ప్రజల జీవితాల్లో తీపి నింపాలన్న సంకల్పానికి ప్రతీకగా నిర్వహించామని పేర్కొన్నారు. పేదరికం దేవుడిచ్చినది కాదని, పాలకుల విధానాల ఫలితమని, అన్యాయం సహజం కాదని వ్యవస్థ సృష్టేనని విమర్శించారు. మార్పు భిక్షగా రాదని, పోరాటం ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన పిక్కిలి వెంకటేశ్వర్లు, సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఈ పార్టీ ఓట్ల రాజకీయాల కోసం పుట్టినది కాదని, ప్రజల గుండెల్లోంచి పుట్టిన ఉద్యమమని పేర్కొన్నారు. పార్టీ కార్యాలయం ఇటుకలు, సిమెంట్‌తో నిర్మించిన భవనం కాదని, రైతుల ఆవేదన, కార్మికుల కన్నీరు, యువత ఆగ్రహం కలసి రూపుదిద్దుకున్న విప్లవ కేంద్రంగా అభివర్ణించారు. అతిథులుగా పకీరయ్య (పగిడ్యాల), గాబ్రియల్ (మండల సాక్షి రిపోర్టర్), గోపి (సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ రైతు సంఘం అధ్యక్షులు), నంది (నందికొట్కూరు రిపోర్టర్) పాల్గొని సంఘీభావం తెలిపారు.

## నంద్యాల - గుంతకల్లు మధ్య పగటి పూట కూడా రైలు రాకపోకలు

- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నందికొట్కూరు డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా రైలు ప్రయాణికుల ఇబ్బందులు ఇటీవల పార్లమెంట్ వేదికగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లారు. లోక్ సభలోనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విన్నపాన్ని పరిగణలోకి తీసుకుంటామని రైల్వే శాఖ మంత్రి పార్లమెంట్ లో హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు గుంతకల్లు నుంచి నంద్యాల మీదుగా మార్కాపురం రోడ్డు వరకు పగటి పూట రైలు నడుపనున్నట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం తెలిపారు. మార్కాపురం బి నంద్యాల బి గుంతకల్ రూట్ లో ప్యాసింజర్ ట్రైన్ కు రైల్వే మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనీ, ఈ ట్రైన్ నెంబర్(57408) మార్కాపురంలో తెల్లవారు జామున 4:30 గంటలకు ప్రారంభం అయ్యి నంద్యాలకు ఉదయం 7:20 గంటలకు చేరుకొని డోన్ మీదుగా గుంతకల్లుకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటుందనీ, ఇదే ట్రైన్ నెంబర్(57407) తిరుగు ప్రయాణంలో గుంతకల్లులో సాయంత్రం 5:30 కి ప్రారంభం అయ్యి నంద్యాల కు రాత్రి 8:30 కి చేరుకొని మార్కాపూర్ కు 10:30 గంటలకు చేరుకుంటుందనీ, త్వరలో పట్టాలు ఎక్కనున్న ఈ రైలును నంద్యాల జిల్లా ప్రజలు గుంతకల్లు వైపు పగటి పూట రైలు ప్రయాణం సద్వినియోగం చేసుకువాలని, తన విన్నపాన్ని అంగీకరించి నంద్యాల - గుంతకల్లు వైపు పగటి పూట రైలు వేసినందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు.

## ప్రభువైన ఏసుక్రీస్తును నీ సొంత రక్షకుడిగా అంగీకరించినప్పుడే నిజమైన క్రిస్మస్ బ్రదర్ వెంకట్ రాజ్ పాల్

డి.సత్యపాల్ వరలక్ష్మీ



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం మండలం లోని కోమలి గ్రామంలో ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చి యూత్ వారు సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు ఈ సందర్భంగా దైవజనులు డి.సత్యపాల్ వరలక్ష్మి మాట్లాడుతూ క్రిస్మస్ అంటే మనమందరంనూతన వస్త్రాలు ధరించి చర్చిలకు రావడం కాదు ఇంటికి రంగులు వేయడం గృహాలకు విద్యుత్ దీపాలు అలంకరించి క్రిస్మస్ స్టార్స్ ఏర్పాటు చేయడం బంధుమిత్రులు స్నేహితులు ఆహ్వానించడం క్రిస్మస్ కాదు ఏసుక్రీస్తును నీ సొంత రక్షకుడిగా అంగీకరించి పాత జీవితాన్ని పూర్తిగా విడిచిపెట్టి ఆయనే ఈ లోక రక్షకుడిగా అంగీకరించి నీ జీవితంలోకి మీ కుటుంబంలోకిఆహ్వానించడం క్రీస్తేసుకు కలిగిన మనసును ఆయన స్వభావమును కలిగి ఉండడమే మనకు నిజమైన క్రిస్మస్ పండుగని తెలిపారుజి చిన్నారులు యవనస్తులు ప్రదర్శించిన స్కిట్స్ నాటికలు సంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి ఈ కార్యక్రమంలో బ్రదర్ వెంకట్ రాజ్ పాల్ దైవజనులు డి.సత్యపాల్ వరలక్ష్మీ యవనస్తులు సంఘపెద్దలు స్త్రీల సమాజం (సంఘస్తులు) గ్రామ ప్రజలు పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజా శేఖరం ను మర్యాదపూర్వకంగా కలిసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**?కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ మంగళవారం ఉమ్మడి గోదావరిజిల్లాలఎమ్మెల్సీపేరాబత్తుల రాజా శేఖరం ను కాకినాడలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగాపేరాబత్తుల రాజా శేఖరం ను శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం అందజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి, భవిష్యత్ కార్యాచరణపై వారి ఇరువురు చర్చించుకున్నారు.?ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నాకు జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం కల్పించిన చంద్రబాబుకి, నారా లోకేష్ కి, పల్లా శ్రీనివాస్ కి, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అదే విధంగా కాకినాడ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అసెంబ్లీ ఇన్చార్జిలు, రాష్ట్ర కమిటీ నాయకులు అందరూ నాకు సహకరించినందుకు వారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసినందుకు రెండు రోజులుగా జిల్లా అంతా తిరుగుతున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూము కుమార్, బస్వా చినబాబు, ప్రకాష్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం


జిల్లా పంచాయతీ అధికారి, వారి కార్యాలయము, ప్రకాశం జిల్లా, ఒంగోలు.
::సర్క్యులర్::

**పుల్లలచెరువు డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల ప్రాసెసింగ్‌లో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటి పర్తి చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు లేఖ సమర్పించారు.గ్రామ పంచాయతీలలో ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ప్రాసెస్ చేయడంలో మరియు డ్రా చేయడంలో పంచాయతీ అభివృద్ధి అధికారుల నుండి తగిన సహకారం లభించడం లేదని ఎమ్మెల్యే లేఖలో పేర్కొన్నారు. దీని కారణంగా కాంట్రాక్టర్లు, పనులు నిర్వహించిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అంతేకాకుండా, కొన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ఆమోదం లేకుండా, సంబంధిత సర్పంచ్‌కు తెలియకుండానే బిల్లులు తయారు చేయబడుతున్నాయన్న ఆరోపణలు కూడా వెలుగులోకి వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విధమైన చర్యలు పంచాయతీ పరిపాలనలో పారదర్శకతను దెబ్బతీస్తున్నాయని, ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి ఎలాంటి అలసత్వం లేకుండా వెంటనే ప్రాసెస్ చేసి డ్రా చేయాలని పంచాయతీ అభివృద్ధి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా, ప్రతి బిల్లుకు తప్పనిసరిగా సంబంధిత గ్రామ సర్పంచ్ ఆమోదం తీసుకున్న తరువాతే బిల్లులను డ్రా చేయాలని, గ్రామ పంచాయతీ ఖాతాల నుండి జరిగే అన్ని లావాదేవీలు పూర్తి పారదర్శకతతో సాగాలని యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే లేఖలో స్పష్టం చేశారు.ఈ మేరకు మండల స్థాయి అధికార యంత్రాంగం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, తద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులు నిరాటంకంగా కొనసాగి ప్రజలకు మేలు చేకూరేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు.

# చెంచు గిరిజనుల అభివృద్ధిపై మండల స్థాయి ఇంటర్వేస్ మీటింగ్

యం.పి.డి.వో . మరియదాసు సహకారంతో







**పుల్లల చెరువు డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అసిస్ట్ ఆధ్వర్యంలో చెంచు గిరిజనుల అభివృద్ధిపై మండల స్థాయి ఇంటర్వేస్ మీటింగ్ మరియు వి.టి.డి.ఏ చెంచు గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమము ఐ.టి.డి.ఎ శ్రీశైలం ప్రాజెక్టుఅధికారి వెంకట శివ ప్రసాద్ సూచనలమేరకు, అసిస్ట్ ప్రాజెక్ట్ హెడ్ శ్రీమతి విష్ణు ప్రియ, టి. రామారావు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ అదేశాలమేరకు ఈరోజు పుల్లల చెరువు స్థానిక యం.పి.డి.వో. కార్యాలయమునందు యం.పి.డి.వో మా. మరియదాసు సహకారంతో మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు, స్థానిక యన్.జి.వో. ల సమన్వయంతో చెంచు వి.టి.డి.ఏ. సభ్యులు, స్వయం ఉపాధి సంఘాల సభ్యులతో అసిస్ట్ సంస్థ సిబ్బంది మండల స్థాయి ఇంటర్వేస్ మీటింగ్ ఏర్పాటుచేసారు ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ ఏరియా కోఆర్డినేటర్ ఏ. శ్రీనివాసరావు మండల స్థాయి అధికారులను స్టేజి మీదకు ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని వివరించారు. మొదట మండల డిప్యూటీ యం.పి.డి.వో చక్రవర్తి, ఆత్మ నాయిడు ఇద్దరు మాట్లాడుతూ పుల్లల చెరువు చెంచు గూడేలలో అసిస్ట్ సిబ్బంది క్షేత్ర స్థాయి లో పని చేస్తున్నారని, అందరికి ఆధార కార్డులు, వాటి అప్డేట్ సర్వీసులు, క్రొత్త బియం కార్డులు, ఉపాధి హామీ కార్డులు, అందులో కుటుంబ సభ్యులను చేర్చడం, బ్యాంకు ఆకౌంట్లు, ఓటు కార్డు, పుట్టిన తేదీ సర్టిఫికెట్స్, మరణ ధృవీకరణ పత్రాలు పొందటం, సచివాలయ సేవలు ఉపయోగించుకోవడం వంటి విషయాలు వివరించారు. ఇందులో బాగంగా మండల విద్యశాఖ అధికారి యం. వి. భాస్కర్ మాట్లాడుతూ అలాగే గిరిజనులకు విద్యాపరంగా ఉన్న అవకాశాలను ప్రీ మెట్రిక్ విద్య, పోస్ట్ మెట్రిక్ విద్య, అంబేద్కర్ ఓవర్సీస్ వంటి పథకాల ద్వారా విదేశాలలో విద్యావకాశాలను కూడా వివరించారు. చివరిగా పియంజన్మన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా మౌలిక సదుపాయాలను పొందాలని సూచించారు. చెంచులు పి.వి.టి.జి తెగలలో ఉన్నారని, వారు ఆర్థికంగా, విద్యపరంగా, సామాజికంగా ఎదగాలని, ప్రభుత్వ పథకాలకు ఆధార్ ముఖ్యమైనది కనుక అందరు ఆధార్ పొంది, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్షన్ లు పొంది వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఉపాధి హామీ పనుల గురించి మండల ఏ.పి.వో మోషే మరియు ఎలీషా ఇద్దరు మాట్లాడుతూ కొత్త జాబ్ కార్డులు జనవరి నుండి ఇప్పిస్తామని, చనిపోయిన వారిని డిలీట్ చేసి, కొత్త సభ్యులను కార్డులో చేర్చడం, ఉపాధి హామీ పనులను అందరికి అందుబాటులోకు తెస్తామని అందరు వినియోగించుకోవాలని చెంచులకు వివరించారు. ఆర్. ఉమ్మడివరం వి.టి.డి.ఏ ప్రెసిడెంట్ తాటి రమణయ్య మాట్లాడుతూ చెంచు గూడెలలో బాల్య వివాహాలు అరికట్టి ఆదర్శ చెంచు సమాజం ఏర్పాటు దిశగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఉపాధి హామీ కూలీ పనులు చేసిన నగదు జమ అవలేదని అందుకు తగు పరిష్కారం చూడాలని ఉపాధి హామీ సిబ్బందికి తెలియజేసారూ. ఇందులో భాగంగా వెలుగు ఏ పి.యం యన్. వెంకటయ్య మాట్లాడుతూ గూడేలలో స్వయం ఉపాధి మహిళా సంఘాలు ఏర్పడాలని, పొదుపు సంఘాలలో చేరి వాటిని పూర్తి స్థాయిలో వినియోగిమ్ముకోవాలని నెల నెల పొదుపు సరిగా కట్టుకుకోవాలని చెప్పారు. ఆదర్శ సంస్థ దోర్నాల నుండి ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కరుణాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 21 రోజులలో జనన, మరణ ధ్రువ పత్రాలు పొందాలని వాటికీ సంభందించిన సేవలు సచివాలయంలో అందిస్తారని చెప్పారు. క్షేత్ర స్థాయిలో అసిస్ట్ సిబ్బంది ద్వారా మీరు మరిన్ని సేవల కొరకు సంప్రదించి సచివాలయం నుండి పథకాలను పొందాలని అన్నారు. తదుపరి మధుసూదనరావు ఎపిఐవో, శ్రీశైలం ఐటిడిఏ వారు క్షేత్ర స్థాయిలో ఉచిత ఆధార్ క్యాంపులు ప్రాజెక్ట్ ఆఫీసరు శ్రీశైలం ఐటిడిఏ వారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని, అందరు వినియోగించుకుని అభివృద్ధి చెందాలని ప్రస్తుత ప్రభుత్వ పథకాల గురించి వాటి అర్హత ల గురించి వివరించారు, ఏవైనా ఆవశ్యకమైన పత్రాలు, కార్డులు లేకుంటే తక్షణమే అందిచాలని సంభందిత అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా అసిస్ట్ సంస్థ ఏరియా కోర్డినేటర్ శ్రీనివాసరావు గత 30 సంవత్సరాల క్రితమే మర్రిపాలెం లో 120 గృహాలను చెంచులకు కట్టించారని, అక్కడనుండి నిరంతరం చెంచు ల అభివృద్ధి కొరకు అనేక ప్రాజెక్టుల ద్వార చెంచులకు సేవలు అందిస్తున్నామని తెలియజేసారు. ప్రభుత్వ ఆస్తులను చెంచులు తమ ఆస్తిగా భావించి కాపాడుకోవాలని వివరించారు. పుల్లల చెరువు పి.హెచ్.సి డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ ఆసుపత్రి డెలివరీలు జరగాలని, ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకుని ఆరోగ్యశ్రీ కార్డులు , ఆయుష్మాన్ భారత్ కార్డు సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. 34 గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని అందరు ఉచిత వైద్యం మందులు పొంది ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. ఏరియ ఆసుపత్రిలో ఉచిత ఆపరేషన్లు మందులు ఇస్తారని చెంచులకు చెప్పారు. ప్రభుత్వ పథకాల విషయం లో ఏదైనా అవసరం అయితే అసిస్ట్ సిబ్బంది సచివాలయ సిబ్బంది ని సంప్రదించి పొందాలని, ఏదైనా అత్యవసర వైద్య సహాయలకోరకు తానెప్పుడు అందుబాటులో ఉంటాఅని వివరించారు. వి. టి. డి. ఏ. ప్రెసిడెంట్ ఏ. ఏడుకొండలు మాట్లాడుతూ జనన మరణ పత్రాలు పొందాలని, చెంచు గూడెలలో మౌలిక సదుపాయాలు నీరు, పొలాలలో మంచి అభివృద్ధి కార్యక్రమాలు అందించాలని, పాటశాలలు ఏర్పాటుచేయాలని వివరించారు. చివరిగా ఈకార్యక్రమానికి హాజరైన వివిధ శాఖల అధికారులను, యన్.జి.వో సిబ్బందిని శాలువాతో సన్మానించి చెంచుల అభివృద్ధిలో మరింత సమన్వయంతో అసిస్ట్ సంస్థ తో పనిచేసే విధంగా ముందుకు కొనసాగాలాని నిర్దేశి%శీ%చారు. ఈ కార్యక్రమాన్ని ఎర్రగొండపాలెం ఫీల్డ్ కూర్డినేటర్ దారా వెంకటరావు, ముగిస్తు క్షేత్ర స్తాయిలో సంక్షేమ పథకాలను వినియోగించు కోవాలని అందుకు అవసరమైన సహాయ సహకారాలు అసిస్ట్ సంస్థ పూర్తిగా అందిస్తుందని, ఏ అవసరం ఉన్న తమ సిబ్బందికి తెలియజేసి సరియైన సమయంలో పథకాలను వినియోగించుకుని ఆర్థికంగా ఉన్నతంగా ఎదగాలని ఈ కార్యక్రమానికి వచ్చిన వివిధ శాఖల అధికారులకు, 12 చెంచు గూడేలనుండి వచ్చిన వి.టి.డి.ఏ. గిరిజనులకు మరియు మహిళా పొదుపు సంఘాల సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని అసిస్ట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ యన్. హనుమంతరావు, యన్. రాజ్య లక్ష్మి, కే. శ్యాముల్, పి. పోలయ్య, బీ.కామ్లా నాయక్, బాల లక్ష్మీబాయి, వెంకటేశం, లక్ష్మీబాయి మొదలగు సిబ్బంది పుల్లల చెరువు లోని చెంచులను వారి గూడేల నుండి హాజరయ్యేలా చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు.

# హలో యువత మేలుకో చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో

దేవనకొండలో నిర్వహించిన గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో..
దేవనకొండ తాసిల్దార్ ఎం. సుదర్శనం, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సి.రమేష్ లు యువతకు పిలుపు...




**దేవనకొండ డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నేటి యువతరం మాలగ్రద్రవ్యాలను మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని దేవనకొండ మండల తహసీల్దార్ ఎమ్. సుదర్శనం, జిల్లా ఉపాధ్యక్షులు సి. రమేష్ లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా యువతలో వేగంగా పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం,గుట్కా%-%గంజాయి%-%మద్యం వంటి చెడు వ్యసనాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఒక సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా మంగళవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో "హలో యువత మేలుకో %-% చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో" పేరుతో రూపొందించిన వాల్‌పోస్టర్ లను ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి మరియు దేవనకొండ తహసీల్దార్ ఎమ్.సుదర్శనమ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..."ప్రతి రోజూ నమోదు అయ్యే కేసుల్లో పెద్ద సంఖ్య యువతలో వ్యసనాలకు సంబంధించినవే డ్రగ్స్, గుట్కా, మద్యం వంటి ఉపద్రవాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాదు ,విద్యను, ఉపాధిని, భవిష్యత్తును, కుటుంబ శాంతిని పూర్తిగా నాశనం చేస్తున్నాయన్నారు. యువతను వ్యసనాల బారిన పడదీయడానికి ప్రయత్నించే మాఫియాలు, అక్రమ వ్యాపారులపై సామాజిక జాగ్రత్త తప్పనిసరి అని పేర్కొన్నారు. కుటుంబం%-%పాఠశాల%-%పోలీసులు%-%సమాజం కలిసి పనిచేస్తేనే వ్యసనాలకు అడ్డుకట్ట వేయగలం" అని తెలిపారు. యువజన సంఘాలు ముందుకు వచ్చి సామాజిక బాధ్యతతో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. "రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కాలేజీ, ప్రతి గ్రామం, ప్రతి నగరంలో యువజన%-%విద్యార్థి వర్గాలలో విస్తృత ప్రచారం ప్రారంభిస్తున్నామన్నారు. వాల్‌పోస్టర్లు, అవగాహన సమావేశాలు, ర్యాలీలు, కళాజాథాలు, సెమినార్ల ద్వారా 'వ్యసనాలన్నీ వినాశనాలకు ప్రారంభం' అనే సందేశాన్ని ప్రతి యువకునికి చేరుస్తాం" అని తెలిపారు. ముఖ్యంగా వ్యసనాల వ్యాపారానికి రాజకీయ సంరక్షణ ఉండకూడదన్నారు. సమాజం జాగ్రత్తగా నిలబడితేనే యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. వ్యసనం వ్యక్తిగత సమస్య కాదు అని కుటుంబం, సమాజం, రాష్ట్రాన్ని ప్రభావితం చేసే సామూహిక ప్రమాదం అన్నారు . అందుకే ఆటలు, క్రీడలు, పుస్తకాలు, కళలు, సేవా కార్యక్రమాలు వంటి సానుకూల దారుల్లో యువతను నడిపించేందుకు మా ఉద్యమం కొనసాగుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో తదితరులు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్, యువజన సంఘం మండల నాయకులు విజయ్ ప్రకాష్ రవితేజ మనోజ్ భరత్ రాజేంద్ర వెంకటేష్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి జనసైనికులు అంకితభావంతో పనిచేయాలి

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నాతవరం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రతి జనసైనికుడు అంకితభావంతో పనిచేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. మంగళవారం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కొరత, రహదారుల దుస్థితి, పారిశుధ్య లోపాలు, విద్యుత్ సమస్యలు వంటి మౌలిక వసతుల అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై ఉండడమే పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని, ఆ పథకాల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ ప్రకటించే అభ్యర్థులను గెలిపించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు నరసింహారావు, ప్రగడ కృష్ణ అరవ లక్షణరావు నాయకులు గుడివాడ కృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమణ, బొడ్డు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య సుడిగాలి పర్యటన..



**నందికొట్కూరు, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పేదల పాలిట వరంలా మారిందని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. మంగళవారం నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడు బంగ్లా మండలాల్లోని పలు గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మొత్తం రూ. 7,37,713/- రూపాయల ఆర్థిక సహాయం మంజూరైనట్లు తెలిపారు. నందికొట్కూరు మండలం కోనేటమ్మపల్లె గ్రామానికి చెందిన ఏసురాజుకు రూ. 1,00,000/-, దామగట్ల గ్రామానికి చెందిన బాసు మియాకు రూ. 72,713/-, కొణిదెల గ్రామానికి చెందిన కొంగర మూర్తికి రూ. 2,01,000/-, అలాగే పగిడ్యాల మండల కేంద్రానికి చెందిన బోయ వెంకటేశ్వర్లుకు రూ. 4,00,000/- ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరయ్యాయి. టిడిపి కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే గిత్త జయసూర్య లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర రెడ్డి, కోనేటమ్మపల్లె గ్రామ సర్పంచ్ పోతుల దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కురువ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు సోలోమోను, ప్రకాశం, దామగట్ల ఎంపీటీసీ తిప్పారెడ్డి, పగిడ్యాల టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ్ ముక్త్ భారత్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు





**రౌతులపూడి డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా కాకినాడ, జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు బాల్య వివాహ ముక్త భారత్ పై శంఖవరం ప్రాజెక్ట్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో శ్రీమతి పి. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో,పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ అధ్యక్షతన రౌతులపూడి మండల ములగపూడి గ్రామం జిల్లా పరిషత్ పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి శ్రీమతి జె. విజయ మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త భారత్ అనే కాంపెయిన్ 27 నవంబర్ 2025 నుండి 16 మార్చి 2026 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం అన్నారు. బాల్య వివాహాలు నుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడు పై ఉందని అన్నారు. బాలలను స్నేహ పూరిత వాతావరణంలో తీర్చి దిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగ స్వామ్యం కావాలన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను కూడా దూరం చేస్తుంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరచాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో రౌతులపూడి సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి వి నాగమణి మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన లేదా 18 సంవత్సరాలు అమ్మాయికి నిండకుండా, 21 సంవత్సరాలు పూర్తి కాకుండా అబ్బాయికి వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం లేదా పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామనిబాలల విద్య మరియు భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని మరియు బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు ఎక్కడైనా బాల్య వివాహాలు జరుతున్నట్లు సమాచారం తెలిసిన లేదా జరుగుతున్నట్లు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పోలీస్ నెంబర్ 112 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ 181 కి సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. అనంతరం బాల్య వివాహ వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి ఎం ఎస్ కే పూర్ణ తేజ, ఏ ఎన్ ఎం దుర్గ భవాని,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు సి హెచ్ రవణమ్మ, పి వి సత్యవతి, యస్. అచ్యుతాంబ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# చెంద్రబాను విమర్శించే నైతిక హక్కు కేసీఆర్ కు లేదు:టీడిపి,టీ.మనిరామ్ సింగ్




**బెల్లంపల్లి డిసెంబర్ 23(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ప్రెస్మీట్లో గోదావరి కృష్ణ తదితర ప్రాజెక్టులపై ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు జలదోపిడి చేస్తున్నారని తెలంగాణ వాటి నీళ్లు ఆంధ్రకు ఎత్తుకెళుతున్నారని జలదోపిడీ చేస్తున్నారు అని ప్రాంతీయ విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తూ తెలుగుదేశం పార్టీపై అర్థరహితమైనటువంటి ఆరోపణలు చేయడం మానుకోవాలని టిడిపి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.మణి రామ్ సింగ్ ఖండించారు. ఈ కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ప్రచారాలు చేసి అదే అబద్ధపు ప్రచారా లు చేసి కెసిఆర్ అధికారంలోకి వచ్చారన్నారు.మీరు గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మనిషికి మూడు ఎకరాల స్థలం ఇస్తానని ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని సింగరేణి బొందల గడ్డగా కానివ్వనని ఓపెన్ కాస్టుకు వ్యతిరేకమని ఓపెన్ కాస్ట్ చేస్తే దంపరులకు అడ్డంగా పడుకుంటానని కాళేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరం ప్రాజెక్టుగా కట్టి మీ కూతురైన కవిత ఫోన్ టాపింగ్ తో సహా మీ మంత్రులై కూడా ప్రతిపక్ష నాయకుల ఫోన్ టాపింగ్ చేసినటువంటి మీరు మచ్చలేని మా తెలుగుదేశం పార్టీ అధినేతను ఎలాంటి నైతిక హక్కు మీకు లేదని విమర్శించారు.మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్లి కుర్చీ వేసుకుని ప్రాజెక్టులను పూర్తి చేస్తానని 10 సంవత్సరములు అధికారంలో ఉండి ఎందుకు చేయలేదు, కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో కోట్లు రూపాయలు చేతులు మారాయని మీ కూతురు దుమ్మెత్తి పోస్తుంటే వాటికి సమాధానం చెప్పలేక అధికారం పోయినాక రెండు సంవత్సరాలు ఫామెజుల్లో పడుకుని మరలా ప్రజల్లో భావిద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు.రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు అవుతున్న ఇంకా సిబిఎన్ ని విమర్శించడం ఎంతవరకు సమంజసం అన్నారు. విశాఖపట్నంలో చంద్రబాబు ప్రభుత్వం పరిశ్రమల కోసం అమరావతి రాజధాని నిర్మాణం ఎంఓయు చేసుకున్న వాటిలో ఆ టెండర్లలో పేర్లు కూడా ఉన్నాయని కెసిఆర్ మాట్లాడారు. అలాంటి బినామీ పేర్లతో మీ మిత్రుడు జగన్మోహన్ రెడ్డి హయాంలోనే జరిగాయని కెసిఆర్ కు గుర్తు చేస్తున్నామన్నారు.ఫామ్ హౌస్ కే పరిమితమైన కెసిఆర్ బయటకి వచ్చి నిరంతరం ప్రజల కోసం కష్టపడి ఎన్ని తుఫానులు వచ్చినా అతలాకుతలమైన ప్రజల్లో వెంట నేనున్నానని నిరంతరం ప్రజల కోసం కష్టపడే విజన్ చరిత్ర కలిగి ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ని విమర్శించే ముందు నీ గత చరిత్ర తెలుసుకోవాలని మాట్లాడాలని తెలియజేస్తున్నామన్నారు.లేకపోతే నీకే ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరికి వస్తున్నాయని తెలియజేస్తున్నాం. ఈ సమావేశంలో నాయకులు టి.మణి రామ్ సింగ్ టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు,టిడిపి పట్టణ అధ్యక్షులు ఓ.జీవరత్నం,పట్టణ ప్రధాన కార్యదర్శి గద్దల నారాయణ,ఎస్సీఎన్యు ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య,సిహెచ్ రమేష్,ఎండి.హసన్,తిరుపతి,ఎస్.ఎస్ పాండే,ఓదేలు,మాదాసి గోపాల్,బి. సత్యనారాయణ,హరిబాబు,గోమాస వెంకటేష్,జి.రాజన్,ఎం.రాజయ్య తదితరులు పాల్గొన్నారు...

# విధి నిర్వహణలో స్వతంత్రుడిగా లేని ఎస్పీ



జిల్లా ఎస్పి నరసింహా ను వెంటనే బదిలీ చేయాలి..

ఎమ్మెల్యే ఒత్తిడితో రెడ్డి అధికారిని కాపాడి...బిసీ అధికారిని బలి చేశారు..

కోదాడ కోర్టులో ఒకలా రిమాండ్ డైరీ...హై కోర్టులో ఒకలా రిమాండ్ డైరీ...

గోటితో పోయెదానికి గొడ్డలిదాకా తెచ్చిన ఎస్పి..

**సూర్యాపేట, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** కర్ల రాజేష్ మృతిపై నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా ఎస్పి నరసింహ ను వెంటనే బదిలీ చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కర్ల రాజేష్ మృతికి కారకులైన ప్రతి ఒక్క అధికారిని సస్పెండ్ చేయాలన్నారు.కర్ల రాజేశ్ మృతికి కారకులైన పోలీసులపై ఆ శాఖ ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలపై మందకృష్ణ అసహనం వ్యక్తం చేశారు.ఎస్సైపై చర్యలు తీసుకోకుండా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి నే కాపాడుతున్నారంటూ మందకృష్ణ మాదిగ సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై సురేశ్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా ఎస్పీ ఆఫీస్కి అటాచ్ చేయడంపై ధ్వజమెత్తారు. ఎస్సైను కాపాడే ప్రయత్నంలో భాగంగానే ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారని మండిపడ్డారు.ఈ కేసులో బీసీ వర్గానికి చెందిన కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగంపై సస్పెన్షన్ వేయడం అన్యాయమని అన్నారు.ఎస్సై బలమైన సామాజిక వర్గానికి చెందినవాడు కాబట్టే వదిలేశారని మందకృష్ణ ఫైర్ అయ్యారు.జిల్లా ఎస్పి కోదాడ ఎమ్మెల్యే ఒత్తిడికి కేసును తప్పు దోవ పట్టిస్తున్నారని తెలిపారు.బీసీ సామాజిక బలహీన వర్గానికి చెందిన కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం ను మాత్రమే సస్పెండ్ చేయడం చూస్తే విధి నిర్వహణలో స్వతంత్రుడిగా లేడన్నారు.రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారని కోదాడ డియస్పి శ్రీధర్ రెడ్డి, చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి ని సస్పెండ్ చేయలేదన్నారు.ఎస్పీకి తెలియకుండానే చిలుకూరు ఎస్సై సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ కు తీసుకెళ్లి లక్ష్మి కాంత్ రెడ్డి తోనే ఎందుకు పోస్ట్ మార్టన్ చేయించారు.కోదాడ నుండి హైదరాబాద్ వరకు పోలీసుల వాహనంలో రామకృష్ణారెడ్డినే వీడియో గ్రాఫర్ గా తీసుకెళ్లి ఎందుకు వీడియోలు తీయించారు. బీసీని బలి చేయడానికి రెడ్డిలను కాపాడడం కొరకు ఎమ్మెల్యే చెప్పిన మాటలకు ఎస్పి కేసు తప్పుదోవ పట్టించడానికి ప్లాన్ వేశారని తెలిపారు.నవంబర్ 10న కోదాడ కోర్టులో సమర్పించిన రిమాండ్ డైరీ.. డిసెంబర్ 01న హైకోర్టులో సమర్పించిన రిమాండ్ డైరీ ఎలా మార్తుందన్నారు. కోర్టు ముందు ఐకాన్ ఇంజక్షన్ ఇచ్చి రిమాండ్ ఎలా చేస్తారని తెలిపారు. ఈ అవకతవకలకు చిలుకూరి ఎస్సై మూలకారకుడని ఆరోపించారు. దర్యాప్తు అధికారిని కాదని హైకోర్టుకు సీఐ ని ఎందుకు పంపారన్నారు.రాజేష్ మరణించి 45 రోజులు అవుతున్న ఎస్పీ ఏలాంటి వివరణ జవాబు, ఖండించడం లేదని కేసుని కప్పుపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజేష్ ను అక్రమ నిర్బంధన చేసిన వారు సస్పెండ్ చేసే వరకు మా ఉద్యమం ఆగదన్నారు.ఈ కేసులో కారకులైన రెడ్డి పోలీస్ అధికారులను తప్పించి బలహీన వర్గాల అధికారి బలి చేసే ప్రయత్నం ఎస్పీ చేశారని అందువల్ల తక్షణమే జిల్లా నుండి ట్రాన్స్ఫర్ చేయాలని డిజిపి, ఉన్నత అధికారులకు విజ్ఞప్తి,డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.పోలీస్ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే మేము పోరాటాలు చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో నిరవధిక దీక్షలు,నిరంతరం ధర్నాలు, రాస్తారోకోలు,నిరసనలు చేపడతామని పిలుపునిచ్చారు. ఈనెల 30న కోదాడ నియోజకవర్గంలో కర్ల రాజేష్ సంతాప సభ పేరుతో వేలాదిమంది ఈ సంఘటన వ్యతిరేకించి లాక్ అప్ డెత్ ను ఖండించే ప్రజలు, ప్రజాసంఘువాదులు,దళిత సంఘాల అందరితో భారీ సభను జరిపి ఈ భవిష్యత్తు ఉద్యమాన్ని జిల్లా వరకు కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని జరిపే విధంగా ప్రణాళికను చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ సీనియర్ అడ్వకేట్ దప్పు మల్లయ్య, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, చింతలపాటి చిన్న శ్రీరాములు, యాతాకుల రాజన్న, చింత వినయ్ బాబు, ఎర్ర వీరస్వామి, ములకలపల్లి రవి,తళ్లమళ్ళ హుస్సేన్, కోట గోపి,బొల్లెద్దు వినయ్,కనుకుంట్ల వెంకన్న,గ్యార కనకయ్య, చింత సతీష్, బొడ్డు విజయ్, మీసాల శ్రీను అడ్వకేట్, సిరిపంగి లింగస్వామి, వల్దాస్ జానీ,చెరుకుపల్లి సతీష్,కిరణ్, మేడి కృష్ణ, కొండేటి గోపి,ఆదిమల్ల మోహన్, దైద శ్రీను, గంట బిక్షపతి, రాజేష్, మిర్యాల చిన్ని, మొండి కత్తి మనోజ్, గోపీచంద్, షేక్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# రావులపల్లి నరసింహమూర్తి మాదిగ వర్ధంతి యాది సభ



**భద్రాచలం, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఏజెన్సీ ఉద్యమ స్నేహితుడు,అమరుడు రావులపల్లి నరసింహ మూర్తి మాదిగ వర్ధంతి యాది సభను మహాజన సోషలిస్టు పార్టీ (ఎం.ఎస్.పి)మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.భద్రాచలం నియోజక వర్గంలో ఎం.ఆర్.పి.ఎస్ ఉద్యమాన్ని రాజకీయ పార్టీలకు దీటుగా ప్రజల హక్కుల ఉద్యమంగా మలచిన మహానీయుడు ఆశయ సాధకుడు రావులపల్లి నరసింహమూర్తి మాదిగ,మానవీయ ఉద్యమాలకు ఊపిరిస్తున్న పద్మ మందకృష్ణ మాదిగ సహచరుడు,పేద ప్రజల అస్తిత్వం, ఆత్మ గౌరవం,హక్కుల పోరాట మార్గంలో ఎందరో యువ నాయకులను,కార్యకర్తలను తయారు చేసిన ఉద్యమ శిల్పి రావులపల్లి నరసింహ మూర్తి మాదిగ.ఏజెన్సీ ప్రాంతంలో గ్రామ గ్రామాన దండోరా జెండాలను ఎగరేసేందుకు శ్రమించిన శ్రామికుడు.సామాజిక ఉద్యమ బాటలో పయనిస్తున్న సమయంలో అనారోగ్య కారణంతో మనందరికి భౌతికంగా దూరమైన త్యాగశీలి రావులపల్లి నరసింహమూర్తి మాదిగ, ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ,పేద ప్రజల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వ ఒత్తిళ్ళను,నిర్బంధాలను,అక్రమ కేసులను,బెదిరింపులను లెక్క చేయకుండా తన సిద్ధాంతం కోసం జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి రావులపల్లి నర్సింహమూర్తి మాదిగ. మహాజనులైన ఎస్.సి,ఎస్.టి, బి.సి,మైనారిటీ,పేదకులాల రాజ్యాధికార సాధన కోసం,లక్ష్యం కోసం శ్రమించిన రావులపల్లి నర్సింహమూర్తి ధన్య జీవి. శతాబ్దాల పోరాట యోధుడు. నర్సింహమూర్తి మనందరిలో ఉద్యమ స్ఫూర్తి నింపి అనంత విశ్వంలో కలిసి పోయాడు.ఆయన కలలు కన్న, ఆకాక్షించిన ఆశయాలు నెరవేర్చేందుకు ఎం.ఆర్.పి.ఎస్ నాయకత్వం కృషి చేయాలని,ఆయన రగిల్చిన స్ఫూర్తిని గ్రామ గ్రామాన ప్రతీ ఇంటికి తీసుకువెళ్ళి రాజ్యాధికార ఆకాంక్షను సాకారం చేసుకోవాలని కోరుతున్నాము.ఈ వర్ధంతి యాది సభ కార్యక్రమానికి ఉద్యమ సహచరులు,శ్రేయోభిలాషులు, స్నేహితులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు తప్పక రాగలరని కోరుతున్నాము. కదలండి...యాది సభలో కలుసుకుందాం...రావులపల్లి నర్సింహమూర్తి మాదిగ తలుచుకుందాం.



# యూరియా.. యాప్...వల్ల రైతులను కష్టాలపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్యాపేట,తుంగతుర్తి , డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గొప్ప.. గొప్ప. మాటలు చెప్పి అధికారానికి వచ్చి.. కనీసం పంటకు కావలిసిన యూరియా కూడా సరిపడా సప్లై చేయలేక గత వానకాలం సీజన్ లో ఎరువుల దుకాణల ముందు పడిగాపులకు గురించేసిన సంగతి మరువకముందే.. యూరియా యాప్ అంటు రైతంగాన్ని ఇబ్బందులకు గురించేస్తుంద నీ మాజీ ఎంపీపీ , మండల టిఆర్ఎస్ నాయకులు తాటి కొండ సీతయ్య తెలిపారు.మంగళ వారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరక్ష రాస్యు లై స్మార్ట్ ఫోన్ లేనటువంటి రైతాంగం ఎంతోమంది వ్యవసాయం చేస్తున్నారు.. వాళ్లకు కావాల్సిన యూరియా ఎక్కడ తెచ్చుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు.. స్మార్ట్ ఫోన్ ఉన్నవాళ్ళలో సైతం యాప్ డౌన్ లోడ్ చేసుకోరాక పోవడంతో దిక్కు తోచని స్థితిలో రైతాంగం స తమాతమౌతుంది.. రైతుల శ్రేయిభిలాషులమనే కాంగ్రెస్ ప్రభుత్వం సరిపడా యూరియా సీజన్ కన్నా ముందే తెప్పించి రైతాంగానికి కావాల్సినంత సరఫరా చేయాలి గాని అర్థం.. పర్థం లేని విధానాలతో రైతంగాన్ని ఇబ్బందులకు గురిచేయాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.. మీ వ్యవసాయ అధికారుల లెక్కలతో సరిపడా యూరియా తెప్పించి యాప్ ద్వారా కాకుండా సప్లైయ్ చేయాలని అన్నారు..అధికారానికి రావడానికి అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకుండా మోసపూరిత పాలన చేస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు.ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ పాల్గొన్నారు.

# టెంకల పనుకులో మంచినీటి సమస్య పరిష్కారం

జల్ జీవన్ మిషన్ నిధులతో మంచినీటి బోరు ప్రారంభం

అంతాడా సర్పంచ్ సుర్ల చంద్రరావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** దశాబ్దాల కాలం నుండి మంచినీటి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్న అంతా డ పంచాయతీ టెంకల పనుకులో ఎట్టకేలకు మంచినీటి బోరును సర్పంచ్ చంద్ర రావు ప్రారంభించారు. జల్ జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన ఈ మంచినీటిబోరును గ్రామస్తులు సమక్షంలో ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ చంద్ర రావు తెలిపారు. దీంతో టంకల పనుకు గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది అన్నారు. తాను సర్పంచ్ గా ఉన్న సమయంలోనే ఈ గ్రామానికి మంచినీటి సమస్య పరిష్కారం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉల్లి సత్యనారాయణ మాజీ సర్పంచ్ సాలెబు సన్యాసిరావు సిపిఐ పార్టీ అల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# 'డ్రగ్స్ వద్దు బ్రో" డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి యువతకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పిలుపు..



**నందికొట్కూరు డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో మంగళవారం జిల్లా ఈగల్ టీం ఆదేశాల మేరకు "డ్రగ్స్ వద్దు బ్రో" అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఇంటర్ కళాశాల నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీగా బయలుదేరి పటేల్ సెంటర్ వద్దకు చేరుకుని డ్రగ్స్ వద్దు బ్రోఅవగాహన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, యువత చెడు దారి పడకుండా, చెడు అలవాట్లకు బానిస కాకుండా డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం కూడా నష్టపోతాయని ఆయన హెచ్చరించారు. యువత చదువు, క్రీడలు, మంచి అలవాట్ల వైపు దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్, ఈగల్ టీం ఎస్సై సుజిత్ కుమార్, సీఐలు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బేబీ మరియు ఇతర అధికారులు తో పాటు విద్యార్థులు,విద్యార్థినీలు,యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో డిసిసి పున్న కైలాష్ నేత భేటీ...!



**నల్గొండ జిల్లా డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ యొక్క ఆఫీసులో వారిని కలిసి శాలువా మరియు పుష్పగుచ్చంతో అభినందించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు ఈరోజు ప్రస్తుత రాజకీయ మరియు శాంతి భద్రతల గురించి ముచ్చటించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో అనేకమంది యువత విద్యార్థులు పక్కదారి పడుతున్నటువంటి డ్రగ్స్,గంజాయి మహమ్మారి పై ప్రభుత్వ%శీ% పోలీసులు తీసుకుంటున్న వంటి చర్యలను వారు విశ్లేషించారు.అంతేకాకుండా జిల్లా ఎస్పీ నేతృత్వంలో నేరస్తులను మరియు నేర ప్రవృత్తి కలిగిన వారిని కట్టడి చేయడానికి వారు తీసుకుంటున్న వాటి చర్యల గురించి మాట్లాడారు,అంతేకాదు ఇటీవల జరిగినటువంటి 1,2,3 విడుదల లోన ధపా స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతిభద్రతలను అద్భుతంగా నిర్వహించి శాంతి భద్రతను కాపాడడంలో కీలక పాత్ర పోషించిన ఎస్పీ వారు అభినందించారు, ఈ కార్యక్రమంలో వారితో పాటు పలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ఆటో రిక్షాల ద్వారా సురక్షితంగా గమ్యాలకు చేర్చాలి ...

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి..

రోడ్ ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించాలి..

ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పోలీస్, ట్రాన్స్పోర్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

విద్యార్థులు పాఠశాలలకు ఎలా వస్తున్నారో ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలి..

జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రణాళికలతో యువత, విద్యార్థులు, ప్రజలలో అవగాహన కల్పించాలని మంగళవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ట్రాన్స్ పోర్ట్ అధికారిని ఆదేశించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాలో ఆటో రిక్షాల ద్వారా ప్రయాణించే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా రవాణా అధికారికి కీలక సూచనలు చేశారు. ఆటో రిక్షాలలో పెద్దవారు ముగ్గురికి మించి ప్రయాణించరాదని, అలాగే పిల్లలు ఆరుగురికి మించి ఎక్కించకూడదని స్పష్టం చేశారు. వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే విధంగా ఉండాలని, డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆదేశించారు. ఆటో నడుపుతున్న సమయంలో డ్రైవర్ పక్కన ఎవరూ కూర్చుని ప్రయాణించరాదని హెచ్చరించారు.నిర్దేశించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా, అవసరమైన ధ్రువపత్రాలు లేకపోయినా సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితంగా ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని గమనించాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలకు ఎలా వస్తున్నారు తెలుసుకోవాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి భద్రత నియమాల అమలుకు రవాణా శాఖకు సహకరించాలని కోరారు.

# ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు...!

**తెలంగాణ రాష్ట్రం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పంచాయతీ కార్యదర్శి, సర్పంచు చెక్ పవర్ ఉండేది. అయితే 2018లో సర్పంచ్, ఉప సర్పంచ్కు చెక్ పవర్ కల్పిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. తాజాగా దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి గతంలో మాదిరే పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్కు చెక్ పవర్ కల్పించింది...

# మరియానికేతన్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...!



**చండూరు మండలం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండల కేంద్రంలోని స్థానిక మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సోమవారం రోజు ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఏసుక్రీస్తు జన్మ రహస్యాన్ని విద్యార్థులు కళారూపాలలో ప్రదర్శించారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో మరేనికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ పద్మలత. ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన. సిస్టర్ ట్రిసా .సిస్టర్ ఆరోగ్య .సిస్టర్ సింధు .పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సిస్టర్ పద్మలత విద్యార్థులకు మరియు ఉపాధ్యాయ బృందానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు మరియు బహుమతులు అందజేశారు..

## సుదర్శన్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు...

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నివాళులు...




**భువనగిరి డిసెంబర్ 23. (అఖండభూమి న్యూస్):** సిపిఐ జిల్లా నాయకులు గోడ సుదర్శన్ అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో సుదర్శన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సుదర్శన్ దేశంలో దోపిడి రహిత సమసమాజ నిర్మాణం కోసం తన యావత్తు జీవితాన్ని సిపిఐ పార్టీకి అంకితం చేశారని చెప్పారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట రమేష్, సామల శోభన్ బాబు, భాస్కర్, చింతల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు....

## అక్కపల్లి శ్రీకాంత్ గౌడ్ సన్మానించిన తాజా మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్...

- అమెరికాలో భారతదేశ త్రివర్ణ పథకం రెపరెపలు
- దేశానికి వన్నెతెచ్చిన తెలంగాణ బిడ్డ శ్రీకాంత్ గౌడ్ ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ బిడ్డకు తాజా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించారు.తెలంగాణ బిడ్డ అమెరికాలో భారతదేశ త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. 1970లో స్థాపించిన అమెరికా ఈస్ట్ వేస్ట్ లోని ఎనిమిది రాష్ట్రాల్లో విస్తరించి ఎన్నారైలకు ప్రతినిదిగా భావించే అతిపెద్ద గ్రాస్ రూట్ నాన్ - ట్రాఫిక్ సంస్థ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ యూ ఎస్ ఏ( ఎఫ్ ఐ ఏ) తన 2026 నాయకత్వం ఉందా అని ప్రకటించింది స్వతంత్రంగా నియమితులైన ఎన్నికల సంఘం సభ్యులు అశోక్ కుమార్, జయేష్ పటేల్, కెన్ని దేశాయ్, ఎంపిక తర్వాత సూచించిన పేర్లకు ఎఫ్ ఐ ఏ బోర్డు ఆమోదం తెలిపింది. ప్రస్తుత అధ్యక్షుడు సౌరిన్ పరిక్, స్థానంలో 2026 అధ్యక్షుడుగా అక్కపల్లి శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. శ్రీయ హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనాథ్, యువజన కాంగ్రెస్ నాయకులు పందిరి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల గూడెం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని సన్మానించిన బిక్షమయ్య గౌడ్...



**ఆలేరు డిసెంబర్ 23. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని తాళ్ల గూడెం గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సుధ గాని స్వప్న శ్రీహరి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హైదరాబాదులోని తన వ్యక్తిగత కార్యాలయంలో శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యురాలిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు




**ఆలేరు డిసెంబర్ 23. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం నూతన గ్రామపంచాయతీ గా ఏర్పడిన అనంతరం జరిగిన మొదటి గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన బండి పృథ్వి రాణి శ్రీనివాస్ ను మంగళవారం నాడు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి సుధీర్ నేతృత్వంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ ఊదరీ గ్రాములు, సీనియర్ నాయకులు మొగుళ్ళ దేశాయిరెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండ చంద్రారెడ్డి, నాయకులు ముద్దేపాక లక్ష్మయ్య, పుట్ట పవన్, గోపు మహేందర్ రెడ్డి, ముద్దేపాక నరసయ్య, ఎండి అంజాద్, గంగాధరి సత్తయ్య, సంగీ స్వామి, కళ్లెం రవి, బొప్పారం వెంకటేష్, బొడ్డు మహేందర్, ముద్దేపాక రత్నాకర్, ఎండి మక్బూల్, గోవిందు బిక్షపతి, బోగారం మురళి, ముద్దేపాక రాణి, రమ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ విద్యాసంస్థలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు...!




**చండూరు మండలం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** భారతీయ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థల్లో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు శ్రీనివాసా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన కృషి గురించి నేటి తరానికి అవగాహన కల్పించడమే కాకుండా మన దేశంలో గణితశాస్త్ర అధ్యయానికి అదనపు ప్రోత్సాహం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేష ణాత్మకంగా గ్రహించి, సాధన చేసి, పట్టు సాధించి విజయవకాశాలను మెరుగుపరచుకొని, సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు. గణితం కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, రోజువారి జీవితంలో దాని ప్రాముఖ్యతను, సృజనాత్మకతలను తెలియపరచాలన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత బోధన పరికరాలతో మేల నిర్వహించారు. విద్యార్థులు గణిత శాస్త్ర పాటలతో చేసిన డ్యాన్సులు అలరించాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామివారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు క ృత్తికానక్షత్రం, షష‘ తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగానిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, ద ృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రక ృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమ ృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామ ృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి

# జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పాల్గొన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ





**రాజమహేంద్రవరం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** జిల్లా యంత్రాంగం, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఆర్ట్స్ కళాశాల సమీపంలోని ప్రైవేటు సమావేశ మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి జిల్లా కలెక్టర్ / జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెమీ క్రిస్మస్ సందరరేగా హాజరైన గౌరవ ప్రజా ప్రతినిధులు, మత పెద్దలు, క్రైస్తవ సోదర%--%సోదరీమణులు, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది మరియు జిల్లా ప్రజలందరికీ ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, క్షమ, త్యాగం వంటి మానవీయ విలువలను గుర్తు చేస్తుందని ఆమె అన్నారు. యేసుక్రీస్తు బోధనలు సామాజిక సమైక్యతకు, నైతిక విలువలకు పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. విభిన్న మతాలు, సంస్క ృతులు కలసి వికసిస్తున్న మన దేశంలో ఇటువంటి పండుగలు సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. సభాధ్యక్షులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలు, వర్గాలకు సమాన గౌరవంతో పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. భద్రత, భరోసా, స్వేఛతో క్రిస్మస్ వేడుకలు జరుగుతున్నాయని, ఊహాజనిత మాటలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయమని, ఆయన బోధనలు భారతీయుల హ ృదయాలను ఆకట్టుకున్నాయని తెలిపారు. క్రైస్తవ మతంలోని ఔన్నత్యాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ క్రీస్తు బోధనల ద్వారా కరుణ, దాత ృత్వం, ఇతరుల పట్ల ప్రేమ భావం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ కె. ప్రతాప్ సిన్హా మాట్లాడుతూ దేవుడు తన కుమారుడిని ఈ లోకానికి పంపి మానవాళికి ప్రేమ, శాంతి మార్గం చూపారని పేర్కొన్నారు. క్రైస్తవులకు, సంస్థలకు ప్రభుత్వ సహకారం కొనసాగాలని కోరారు. ఈ సందరరేగా మత పెద్దలు, ఫాస్టర్ లు జిల్లా ప్రజల శాంతి, సమైక్యత, సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలను ఆత్మీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖాధికారి మెల్లిమి సునీల్ కుమార్, డా. కె. సుధీర్ కుమార్, జుహానీ హాలోనెస్, రాజమండ్రి పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పి. టాటి విక్టర్, డా. కె. మోసెస్ బాబు, రెవ్. టి. కుమార్, బిషప్ బత్తిన రాజు, కాశీ నవీన్ కుమార్, ఉప్పులూరి జానకి రామయ్య, గాలి సుబ్బరాజు, కె. మోజెస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో పూర్తి నాణ్యతా ప్రమాణాలను పాటించాలి



రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్




**శ్రీశైలం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలక్షేత్రంలో రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ అన్నారు. ఈ సందరరేగా భక్తుల సౌకర్యాల కల్పన, క్షేత్ర అభివ ృద్ధికి సంబంధించిన అంశాలను సమీక్షించి పలు ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్ వారు శ్రీశైల క్షేత్రానికి విచ్చేసి దేవస్థాన అభివ ృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. అదేవిధంగా ఈ సాయంకాలం పరిపాలనా కార్యాలయ భవనంలోని సమావేశమందిరంలో అన్ని విభాగాల అధిపతులు మరియు పర్యవేక్షకులతో సమావేశమై దేవస్థాన పరిపాలనా అంశాలను సమీక్షించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అన్ని అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా సామాన్య భక్తులకు సదుపాయల కల్పనకై చేపట్టవలసిన అన్ని చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. సామాన్య భక్తుడికి అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఆలయ నిర్వహణ ఉండాలన్నారు. క్షేత్రానికి విచ్చేసే ప్రతీ భక్తుడు సంపూర?ంగా తన యాత్ర ఫలవంతమైందనే త ృప్తి కల్పించాల్సిన బాధ్యత దేవస్థానం సిబ్బంది, అధికారులపై ఉందన్నారు. భక్తుల మనోభావాలను, వారి విశ్వాసాలను గౌరవిస్తుండాలన్నారు. ఈ ఉదయం ముందుగా దేవస్థానం అభివ ృద్ధి పనులను సమీక్షించారు. ఈ సమీక్షలో ఇటీవల పూర్తయిన పనులు, ప్రస్తుతం చేపట్టిన పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనుల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ తాత్కాలిక క్యూ కాంప్లెక్సు నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మూడు మాసాలలోగా నిర్మాణ ప్రక్రియ ప్రారంభమయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోవు 30 సంవత్సరాలలో పెరిగే రద్దీని ద ృష్టిలో ఉంచుకుని శాశ్వత క్యూ కాంప్లెక్సు నిర్మాణ ప్రణాళిక ఉండాలన్నారు. అదేవిధంగా ఆలయముందుభాగంలో గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు గల ప్రధానవీధి సుందరీకరణకు, ప్రధానవీధిలో సాలుమండపాల నిర్మాణానికి సంబంధించి కొన్ని సూచనలు చేశారు. వాటి నిర్మాణం కొరకు వెంటనే చర్యలను ప్రారంభించాలన్నారు. సామాన్య భక్తులకు వసతి కల్పించేందుకు గణేశసదనం వద్ద మరో సత్రనిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో విచ్చేసే శివదీక్షా భక్తుల సౌకర్యార్థం శివదీక్షా శిబిరాలలో అభివ ృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రధానాలయంలోని ప్రాచీన కట్టడాలను పరిశీలించారు. ఆలయంలోని నందిమండపం, వ ృద్ధమల్లికార్జునస్వామి ఆలయ ముఖమండపం, అమ్మవారి ఆలయ ప్రవేశద్వారమండపం పరిశీలించారు. అవసరమైతే వీటికి తగు మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలగకుండా ఈ మరమ్మతులు ఉండాలన్నారు. అమ్మవారి ఆలయంలో ఉత్తరం వైపున నిర్మించతలపెట్టిన ప్రాకార మండపం పనులు త్వరితంగా పూర్తి చేయాలన్నారు. ఆలయ మహాద్వారం ముందు ప్రస్తుతం ఉన్న రేకుల పైకప్పుస్థానంలో రాతి మండప నిర్మాణానికి ప్రతిపాదనలను రూపొందించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగాను మరియు క్షేత్రసుందరీకరణకు క్షేత్రంలో విస్త ృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. ముఖ్యంగా కదంబం, బిల్వం, రావి మొదలైన దేవతా వ ృక్షాలను అధికంగా నాటాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రధానమైన చోట్ల సుందరీకరణ మొక్కలను పెంచాలన్నారు. అదేవిధంగా అవకాశం ఉన్నచోట వర్టికల్ గార్డెన్లను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఆయా పరిపాలనాంశాలను సమీక్షించారు. ఈ సందరరేగా ముందు దేవస్థాన జమాఖర్చులను పరిశీలించారు. తరువాత దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాదవితరణ, గోసంరక్షణ,పరిపాలనా, ఆడిట్, అకౌంట్స్, ప్రసాదాలు, పారిశుద్ధ్యం మొదలైన అంశాలను సమీక్షించారు. ఇంకా వారు మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కల్పనలో భాగంగా శివసేవకుల స్వఛరేదసేవను విరివిగా వినియోగించు కోవాలన్నారు. స్వఛరేదసేవకులు ఆలయంలో ఆయా సేవలు అందించేందుకు దేవస్థాన వెబ్‌సైట్ నందు నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయాన్ని మరింతగా విస్త ృత పరచాలన్నారు. శివసేవకుల స్వఛరేదసేవలను వినియోగించుకోవడం వలన భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించే వీలు కలుగుతుందన్నారు. ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ, క్యూకాంప్లెక్సులో దర్శనం కోసం వేచి వున్న భక్తులకు మంచినీటి సరఫరా, అల్పాహార అందజేయుట, అన్నప్రసాదవితరణ మొదలైన చోట్ల శివసేవకుల సేవను వినియోగించుకోవాలన్నారు. స్వఛరేదసేవకు వచ్చే శివసేవకులకు శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుండాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ దేవస్థానంలో ప్రతి ఉద్యోగి కూడా నిబద్ధతతో , అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఉద్యోగులు బాధ్యతాహితంగా విధులు నిర్వర్తిస్తూ జవాబుదారీతనాన్ని పెంపొందించుకోవాలన్నారు. పాలానపరంగా పూర్తి పారదర్శకతను కలిగి ఉండాలన్నారు. భక్తులు ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయాన్ని వినియోగించుకునేవిధంగా ప్రోత్సహించాలన్నారు. అభివ ృద్ధి కార్యక్రమాల పరిశీలన మరియు సమీక్షలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, దేవదాయశాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ జి.వి.ఆర్. శేఖర్, దేవదాయశాఖ స్థపతి శ్రీ పి. పరమేశ్వరప్ప, దేవదాయశాఖ శిల్పవిభాగపు సలహాదారు ఎస్. సుందర్‌రాజన్, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను నీతికి,నిజాతికి నిలువెత్తు నిదర్శనం ముద్రగడ

మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్





**ప్రత్తిపాడు (డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ముద్రగడ అని ఆయన ఎప్పుడూ సంపూర? ఆరోగ్యంతో ఉండాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మాజీ మంత్రి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభంను, గుడివాడ అమర్నాథ్ పలువురు విశాఖ జిల్లా వైసిపి నాయకులతో తరలివచ్చి మంగళవారం సాయంత్రం కిర్లంపూడి ముద్రగడ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముద్రగడ ఇంటికి చేరుకున్న గుడివాడ అమర్నాథ్ బ ృందానికి ముద్రగడతో పాటు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సాధారంగా ఆహ్వానించారు. ఈ సందరరేగా ముద్రగడ ఆరోగ్య పరిస్థితులను గుడివాడ అమర్నాథ్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ముద్రగడ కుటుంబంతో మా కుటుంబానికి ఎంతో సాన్నిహిత్య సంబంధం ఉందన్నారు. మా తాత గుడివాడ అప్పన్న, మా తండ్రి గుడివాడ గుర్నాథరావు ముద్రగడతో కలిసి శాసనసభ్యులుగా పని చేశారన్నారు. రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ముద్రగడ అన్నారు. రాష్ట్ర ప్రజలకు,మాలాంటి చాలా మంది నాయకులకు ఆదర్శంగా ఉండే ముద్రగడ సంపూర? ఆరోగ్యవంతంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. ముద్రగడను ఆదర్శంగా తీసుకుని ఆయన సలహాలు సూచనలతో పాటించి రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా క ృషి చేస్తామన్నారు, ఆయన వెంట గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి,తుని నియోజకవర్గం పరిశీలకులు వాసిరెడ్డి జమీల్ పలువురు ముద్రగడ అభిమానులు ఉన్నారు.

## కత్తిపూడిలో దీపు చంద్రదాస్ పై దాడికి నిరసనగా హిందువుల భారీ ర్యాలీ



**శంఖవర డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** బంగ్లాదేశ్ లో దీపు చంద్రదాస్ పై అత్యంత హేయంగా దాడి చేసి, కిరాతంగా చంపడాన్ని నిరసిస్తూ శంఖవరం మండలంలోని కత్తిపూడిలో పార్టీలకు అతీతంగా హిందువులంతా భారీ ర్యాలీ చేసి, తమ నిరసన వ్యక్తం చేసారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ సేన ఆధ్వర్యంలో గంటా బాలుదొర సారధ్యంలో హిందువులంతా ఐక్యమై దీపు చంద్రదాస్ మ ృతికి సంతాపం వ్యక్తం చేసి, బంగ్లాదేశీయుల చర్యకు, భారతదేశంలోని కుహానా లౌకిక వాదులకు తమ నిరసన వ్యక్తం చేసారు. ఈ సంధరరేగా బాలుదొర మాట్లాడుతూ దీపు చంద్రదాస్ మానవత్వంతో అన్ని మతాలు సమానమే అన్నందుకు అత్యంత హేయంగా హతమార్చి, బంగ్లాదేశీయులు మానవత్వాన్ని మంట కలిపారన్నారు. పాలస్తీనాలోని హమాస్ స్పందన కోసం వాదించిన కుహనా మేధావులు నోరు మూగపోయిందేమి అని ప్రశ్నించారు. అత్యంత దారుణంగా ఒక భారతీయ హిందువుపై జరిగిన దాడిని ఖండించలేని కుహనా లౌకిక వాదులు ఎక్కడికి పోయారని, లౌకిక రాజకీయ పార్టీల నేతలు ఏమైపోయారని, దీపు చంద్రదాస్ హత్యను ఖండించలేని లౌకిక వాదులు మన దేశానికి అవసరమా అని దుయ్యబట్టారు. గోవును పూజించే వాడు, గోవును చంపేవాడు ఎన్నడూ ఒక్కటి కాలేరని ఈ సందరరేగా బాలుదొర ఉదాటించారు. కార్యక్రమంలో జీలకర్ర సూర్యచక్ర, మార్కండేయులు, గాబు శివ, నాగు, అడపా జగదీష్ కుమార్, గాబు సుభాష్, సప్పా రాంబాబు, కీర్తి కుమార్, తోట క ృష?, బొండాడ సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- సమస్యల పరిష్కారం కోసం 15వ డివిజన్లో పర్యటన




**రాజమహేంద్రవరం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ప్రజలు విన్న వించిన... తమ ద ృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి 15వ డివిజన్లో పర్యటించారు. స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ద ృష్టికి తీసుకువచ్చారు. వాటిపై ఆయన స్పందించారు. డివిజన్లో నిత్యం పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేయాలని నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం వారిని ఆదేశించారు. అవసరమైన చోట్ల డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. అలాగే వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చూడాలని, విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే సరిచేయాలని సంబంధిత శాఖా అధికారులకు సూచించారు. ఏది ఏమైనా తమ కూటమి ప్రభుత్వం నిత్యం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివ ృద్ధి కోసం ఆలోచనలు చేస్తోందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

## అన్ని వసతులతో ప్రజలందరికీ వైద్య సేవలు అందిస్తాం

డాక్టర్ ఎస్ విజయ్ బాబు, డాక్టర్ వెంకట్




**ప్రత్తిపాడు డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం లో చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలకు అన్ని వసతులతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా విజయ హాస్పిటల్ పనిచేస్తుందని విజయ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎస్ విజయ బాబు, డాక్టర్ ఎస్. వెంకట్ అన్నారు. విజయ నర్సింగ్ హెూమ్ ను మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా నూతన వసతులతో విజయ హాస్పిటల్ గా ఆధునికరించి ఏడాది పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎస్ విజయ బాబు మాట్లాడుతూ గత దశాబ్దాల కాలం నుండి నన్ను ఆదరించినట్టే నా కుమారుడు ప్రముఖ ఆర్థోపెటిక్ వైద్యులు డాక్టర్ ఎస్ వెంకట్ ను ఆదరించాలని ప్రజలందరిని కోరారు. డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ నా తండ్రి విజయబాబు దశాబ్దాల కాలం నుండి పేద మధ్య తరగతి కుటుంబాలకు అతి తక్కువ ఫీజులతో వైద్యం అందించారని అదేవిధంగా విజయ హాస్పిటల్ లో అన్ని రకాల వసతులతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి ప్రణాళిక సిద్ధం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు అలమండ చలమయ్య, వరుపుల చిట్టిబాబు, కర్రోతు సత్యనారాయణ, గోళ్ల నాగేశ్వరరావు,

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అన్నసమారాధనకు లక్ష రూపాయల విరాళం కంబాల శ్రీనివాసరావు





**గోకవరం, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా కోరుకొండ గ్రామంలో వెలసిన శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహెూత్సవాలు పురస్కరించుకొని మంగళవారం ఘనంగా నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించిన అనంతరం, అన్నసమారాధనలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదం వడ్డించారు. అన్నసమారాధన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేయడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధి, పేదల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని తెలిపారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం నియోజకవర్గాల్లో విద్య, వైద్యం, ఆర్థిక సహాయ రంగాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింతగా సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయ రంగంలోకి ప్రవేశించినట్లు ఆయన వివరించారు. సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సేవ్ వాటర్,సేవ్ ట్రీస్ నినాదాలతో భారీ ర్యాలీ చేసిన శ్రీ ప్రతిభ విద్యాలయ చిన్నారులు

౹ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన అధినేత దాసం శేషారావు






**ప్రత్తిపాడు, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినీ విద్యార్థులు స్టూడెంట్ లెడ్ మూవ్మెంట్ ద్వారా నేర్చుకున్న విషయాలను ప్రజలకు ర్యాలీ చేసి అవగాహన కల్పించారు. సేవ్ వాటర్ అండ్ సేవ్ ట్రీస్ అనే నినాదాలతో సుమారు 300 మంది విద్యార్థులతో కొనసాగిన ర్యాలీని శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో ధర్మవరం నంది బొమ్మ సెంటర్లో మానవహారంగా ఏర్పడి సేవ్ వాటర్,సేవ్ ట్రీస్ అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ పర్యావరణ రక్షణకై నీటిని మరియు చెట్లను పెంచితే భావితరాలకు ఆహ్లాదకరమైన ప్రకృతి అందిస్తాయని,వాటిని రక్షించుట మనందరి సామాజిక బాధ్యతని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడుతూ సమస్త జీవకోటి మనుగడకు జలమే ప్రాణాధారమని,చెట్లు మనకు జీవనాధారం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థులు చేసిన మైమ్ నీటిని వృధా చేయకూడదని,మొక్కలను నాటి దాన్ని సంరక్షిస్తాయని మరియు పర్యావరణాన్ని కాపాడుతాయని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు అయిదుగురు గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి సత్యనారాయణ,ఏఓ పి నాగేశ్వరరావు,లీడ్ అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం రాణి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇటీవల బంగ్లాదేశ్లో జరిగిన కార్మికుని సజీవ దహనంపై ఏలేశ్వరంలో నిరసన పాల్గొన్న అడపా జగదీష్




**ఏలేశ్వరం, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల బంగ్లాదేశ్లో దీపు చంద్రుదాస్ అనే కార్మికుడు అన్ని మతాలు సమానమే అన్న పాపానికి నిర్దాక్షిణ్యంగా కొట్టి నగ్నంగా చెట్టుకు వేలాడదీసి సజీవ దహనం చేసిన ముస్లిం ఉగ్రమమూకలను,అలాగే బంగ్లాదేశ్ ప్రధాని మహమ్మద్ యూనస్ విధానాలను వ్యతిరేకిస్తూ ఏలేశ్వరం బాలాజీ చౌక్,కత్తిపూడి సెంటర్లో ఛత్రపతి శివాజి మహారాజ్ సేన ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు అడపా జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్ తీరును పలువురు బిజెపి నేతలు ఖండించారు. ఈ కార్యక్రమంలో ఘంటా బాలు దొర,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టెం వెంకటరమణ,జిల్లా కార్యదర్శి రెడ్డి వరలక్ష్మి,గొల్లపూడి సత్యనారాయణ,గొల్లపూడి గణేష్ మళ్ల మురళి,గొల్లపల్లి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గుప్పు మంటున్న గంజాయి

కందిచేలో గంజాయి సాగు

10 లక్షల విలువైన 40 మొక్కలను స్వాధీనం చేసుకున్న పోలీసులు ...





**(యర్రగొండపాలెం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం నలమల ఆటవీప్రాంతానికి దాపులోని గంజివారిపల్లె పంచాయితీ గాంధీనగర్ లో10 లక్షల వరకు ఖరీదుచేసే 40 గంజాయి మొక్కలను స్వాదీనం చెసుకున్న పోలీసులు ,రెవిన్యూసిబ్బంది ... యర్రగొండపాలెం మండలం గంజివారిపల్లె పంచాయితీ గాంధీనగర్ గూడేంలో గంజాయి సాగు చేస్తున్నరని పక్కా సమాచారంతో పోలీసులు ,రెవిన్యూ సిబ్బంది , దాడులు నిర్వహించారు . గాంధీనగర్ గ్రామానికి చెందిన చిన్నా సుబ్బయ్య అనే వ్యక్తికి చెంది పొలం లో కందీ పంట మధ్యలో ఎవరికీ అనుమానం రాకుండా, అక్రమంగా గంజాయి సాగు చేస్తున్నాడని . విశ్వసనీయ సమాచారం మేరకు యర్రగొండపాలెం యస్సై చౌడయ్య , సిబ్బందితో పాటు రెవెన్యూ అధికారులు కలిసి గాంధీనగర్ లోని పొలంలో కందీపంటలో కలిపి అక్రమంగా సాగుచేస్తున్న 40 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి సాగుచెస్తున్న పొలం యజమాని అయిన చిన్నాసుబ్బయ్య పరారీలో ఉన్నట్లు తెలియ జేసారు ....ఈ దాడుల్లో తహాశీల్దారు మంజునాధరెడ్డి , విఆర్ఓ లు షేక్ నాసర్ వలీ , పోతులూరయ్య , పోలీసులు పాల్గొన్నారు .

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు మరియు అవసరమైతే నగర బహిష్కరణ చర్యలు

రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లు, పాత నేరస్తులకు సుమారు 6 గంటల పాటు నిరంతరాయంగా ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించిన... తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహా కిషోర్ ఐ.పి.ఎస్.,





**రాజమహేంద్రవరం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో నేర నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ విస్తృత ప్రత్యేక చర్యలు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడంతో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ చర్యలు కూడా తీసుకుంటాం. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో, కష్టపడే తత్వాన్ని అలవర్చుకుని, చెడు అలవాట్లు మరియు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజంలో గౌరవంగా జీవించాలని జిల్లా ఎస్పీ గారు హితవు పలికారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. వారి జీవన విధానం, ఉపాధి, నివాస ప్రాంతాలు తదితర వివరాలను పోలీస్ డేటాబేస్లో నమోదు చేసి, వారి రోజువారీ కార్యకలాపాలపై పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగించేందుకు, ప్రజల భద్రతే ధ్యేయంగా జిల్లా పోలీసు శాఖ ఇలాంటి అవగాహన, నియంత్రణ చర్యలను నిరంతరం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎన్. బి.ఎం మురళీకృష? గారు, డి.ఎస్.పి( ఎస్ బి) శ్రీ బి. రామకృష? గారు, డీఎస్పీ (నార్త్ జోన్ %×/౩% సెంట్రల్ జోన్) శ్రీ వై. శ్రీకాంత్ గారు, ఇన్స్పెక్టర్ (డి సి ఆర్ బి) శ్రీ పవన్ కుమార్ రెడ్డి గారు, ఇన్స్పెక్టర్ (త్రీ టౌన్) శ్రీ వి. అప్పారావు గారు, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో పర్యటించిన ముదునూరి

౹ఆపదలో ఉన్న రెండు గిరిజన కుటుంబాలకు రూ.10 వేలు ఆర్థికసాయం

౹గిరిజనుల సమస్యల సంబంధిత అధికారుల దృష్టికి తీసికెళ్తా




**ప్రత్తిపాడు, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని గిరిజన గ్రామాల్లో ప్రభుత్వం కనీస వసతులు కల్పించాలని నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష?ంరాజు కోరారు. బౌరువాక,దోపర్తి గిరిజన గ్రామాల్లో పర్యటించిన పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. బౌరువాక గిరిజన గ్రామ పంచాయతీలోని దోపర్తి గ్రామంలో చింతపల్లి పట్టాలమ్మ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుడటంతో పట్టాలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మురళి రాజు ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అదే గ్రామానికి చెందిన దుశ్చర్తి పాపారావు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న మురళి రాజు వారి కుటుంబానికి పరామర్శించి ట్రస్ట్ నుండి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం మురళి రాజు మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో కనీస అవసరాలు కల్పనలో అధికారులు చొరవ చూపించాలన్నారు. పలువురు గిరిజనులు స్థానిక సమస్యలను మురళి రాజు దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిశీలించిన ఆయన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బవురువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ,వైస్ సర్పంచ్ గెడ్డం వెంకటరమణ,బుర్రాక ృష?,కర్రి పాటాలు,బుర్రా నూకరాజు,బొల్లు నాగేశ్వరరావు,పోకనాటి వెంకటేశ్వరరావు,జువ్వల దొరబాబు వైసీపీ నాయకులు,శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్జెనపూడిలో ఘనంగా హిందూ సేవా సమ్మేళనం




**ప్రత్తిపాడు, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం గజ్జెనపూడి గ్రామంలో శివాలయం వద్ద హిందూ సేవా సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. వివేకానంద యూత్ అధ్యక్షులు మంతిన పద్మనాభ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు ఆర్ఎస్ఎస్,విశ్వహిందూ పరిషత్తు ప్రముఖులు హాజరయ్యారు. భారతదేశ సంస్కృతి,సంప్రదాయాలు, హిందూ ధర్మ పరిరక్షణ లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1925లో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం (ఆర్ఎస్ఎస్) వంద సంవత్సరాల సేవా ప్రయాణాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. హిందూ సమాజాన్ని ఐక్యంగా నిలబెట్టడం, యువతలో దేశభక్తి,ధర్మపరిరక్షణ భావన పెంపొందించడమే ఈ సమ్మేళన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యభాస్కరేంద్ర సరస్వతి (ఉత్తర కాశీ), ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్ కుటుంబ సంయోజక్ పెమ్మరాజు సత్యరామచంద్రరావు,శ్రీచక్రసమేత రాజరాజేశ్వరిదేవి పీఠాధిపతి వరలక్ష్మి నరసింహరాజు,తేలు రామకృష?,దాకారపు కృష?,పల్లా దుర్గ,పడాల సతీష్,పల్లా దేవుళ్ళు, నమ్మి వీరబాబు,గాది సతీష్,వివిధ హిందూ సంస్థల ప్రతినిధులు,మేధావులు,ధార్మిక నాయకులు హాజరయ్యారు.

## ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయం.




ఎంపీపీ రమేష్ బాబు. మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్, సీఐ శ్రీనివాసరావు



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ప్రేమ, సమభావం, దయగుణం వంటి వాటితో పాటు నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించాలన్న ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని ఎంపీపీ బడుగు రమేష్ బాబు అన్నారు. కొయ్యూరు లో నూతన చర్చి లో ( యునైటెడ్ చర్చ్) మంగళవారం స్థానిక మతస్తురాలు సీయోను కుమారి ఆధ్వర్యంలో దహించు అగ్ని మినిస్ట్రీ వ్యవస్థాపకులు డాక్టర్ థామస్ దంపతులు నూతన చర్చ్ ప్రారంభించారు. ఈ చర్చ్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ రమేష్ బాబు మాట్లాడుతూ నూతన చర్చ్ ప్రారంభం పట్ల అభినందనలతో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు, మార్గం ఆచారణీయం అని సంఘ సభ్యులు ప్రేమ, దయ కలిగి ఉంటారని అన్నారు. మరో ముఖ్య అతిథి ఎంవీవీ ప్రసాద్ మాట్లాడుతూ క్రీస్తు మార్గం ఆదర్శనీయం అని అందరూ ఏకస్తూలై కుటుంబ సభ్యులుగా కలిసి ఉంటూ ఒకరికొకరు సహాయ పడటం పట్ల ఐక్యత ఏర్పాటుతుందని అన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రేమ సమభావం కలిగి ఉండటం సహజం పట్ల మంచి కలుగజేస్తుందనీ ఏసుక్రీస్తు బోధనలతో ప్రజల్లో భక్తి భావన తోటి వారికి సహాయం చేసే గుణం కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు పాల్గొని సంఘస్తులకు క్రిస్ మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గర్భిణీ స్త్రీలు చిన్నారుల వివరాలు నమోదు చేయాలి



**క్రిష్ణగిరి డిసెంబర్ 23(అఖండ భూమి న్యూస్) :** మండలంలోని ఆయా గ్రామాల అంగన్వాడి పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలు చిన్నారుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని క్రిష్ణగిరి మండల ప్రత్యేక అధికారి పిడి శ్రీమతి విజయ అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం స్థానిక అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలకు ఇచ్చిన నూతన సెల్ ఫోన్ లో గర్భిణీ స్త్రీలు చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించే పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రసవం అయిన మహిళలకు ఆర్థిక సహాయం అందించే మాతృ యోజన పథక%శీ%పై అవగాహన కల్పించాలన్నారు. యుక్త వయసు బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలు బాల్య వివాహాలు, మాత శిశు మరణాలు,సంరక్షణ, ఆరోగ్య%శీ% తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐసీడీఎస్ ఇఓ రాజేశ్వరి, జిల్లా కోఆర్డినేటర్ బాలు, సిడిపిఓ పి.లూక్, జిల్లా ఐసీడీఎస్ బిసి సుజాత, సూపర్వైజర్లు సుగుణమ్మ, సునీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో నందీశ్వరస్వామికి విశేషపూజ



**(శ్రీశైలం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి శనగల బసవన్న స్వామివారికివిశేషార్చనలను నిర్వహించనున్నది. త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన నివేదించబడతాయి

## గ్రామ స్థాయిలో టిడిపి బూత్ కమిటీల పటిష్టతకు కార్యచరణ




**శంఖవరం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** గ్రామస్థాయి నుండి తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నట్లు స్టేట్ శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భీమాబత్తుల సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ విప్, తుని నియోజకవర్గం ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాల మేరకు ఎస్ అన్నవరంలో 94 నుండి 97 బూత్ ఇంచార్జ్, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భీమాబత్తుల సత్యనారాయణ సమక్షంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు బోడాల జమీలు ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పోలిశెటి రామలింగేశ్వరరావు, అప్పన రమేష్, చోడిశెట్టి శేషగిరి, తుమ్మలపల్లి నాని, అమలాపురపు సత్యనారాయణ, సాక రాము, పోలిశెట్టి మార్కండేయులు, బోడాల సాగర్, సాక రామకృష్ణ, కాళ్లరాము, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖండ భూమి



# లిల్లీపుట్ పాఠశాలలో గణిత మహోత్సవం

-ప్రాజెక్టు, వర్కింగ్ మోడల్ తో అలరించిన చిన్నారులు..

-విద్యార్థుల విజయానికి గణితమే పునాది..

-కరస్పాండెంట్ రామకృష్ణ..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం యోగేశ్వర కాలనీలోని లిల్లీపుట్ పాఠశాలలో గత రెండు రోజులుగా గణిత మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చురుగ్గా పాల్గొని వివిధ రకాల ప్రాజెక్టులు, బోధన చతుర్విధ ప్రక్రియల వర్కింగ్ మోడల్ తో చిన్నారులు ఆసక్తికరంగా వివరించి చెప్పారు. చిన్నారులకు క్విజ్ కాంపిటీషన్, గణితానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ గణితశాస్త్రం విద్యార్థుల ఆలోచన విధానాన్ని, సమస్యను విశ్లేషించి సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని, విద్యార్థుల విజయానికి గణితమే పునాది అని, ముఖ్యంగా విద్యార్థులు గణితం పట్ల భయాన్ని విడిచి దాని పట్ల ఆసక్తి కలిగి ఉంటే సులభంగా గణితం నేర్చుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకుని పార్థివదేహానికి నివాళులు అర్పించిన లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**రామన్నపేట డిసెంబర్ 23. (అఖండభూమి న్యూస్):** సిపిఐ జిల్లా నాయకులు బోగడ సుదర్శన్ గుండెపోటుతో అకాల మరణం పొందిన విషయం తెలుసుకున్న ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి మంగళవారం నాడు వలిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామంలోని సుదర్శన్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదర్శన్ నమ్మిన ఆశయాల కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించేవారు అని గుర్తు చేశారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ ఎలగందుల అంజయ్య, నాయకులు కందడి సత్తిరెడ్డి, యాట విష్ణు, కుందూరు వెంకన్న, సుదర్శన్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# నూతన మండలాలు, గ్రామపంచాయతీలు బ్యాంకు ఖాతాలను ప్రారంభించాలి....




**హైదరాబాద్ డిసెంబర్ 23. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన మండలాలు, గ్రామపంచాయతీలు 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, సర్పంచ్, ఎంపీపీ డిజిటల్ సంతకాలతో లావాదేవీలు నిర్వహించేందుకు ప్రభుత్వం సూచనలు చేసింది. ఈ విషయాన్ని వక్రీకరిస్తూ సామాజిక మధ్యమాలలో ఉపసర్పంచ్ లకు చెక్ పవర్ రద్దయినట్లు ప్రచారం జరుగుతుందని, ఇది పూర్తిగా అవాస్తవం అని అన్నారు....

# క్షేత్రస్థాయిలో గ్రామాలను అభివృద్ధి చేయడం ద్వారానే రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుంది

భువనగిరి ఎంపీ చామల...







**యాదగిరిగుట్ట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** గ్రామాలు క్షేత్రస్థాయిలో అభివృద్ధి చెందడం ద్వారానే రాష్ట్రం అని రంగాలలో అభివృద్ధి చెందుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఆలేరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సమన్వయంతో పనిచేసి, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు....

# మిషన్ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలోఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఏ. రాజేంద్రప్రసాద్



**సూర్యాపేట, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం నాడు కేతపల్లి మండలంలోని బీమవరం గ్రామం లో మిషన్ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు క్రిస్మస్ సంబరాలను స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి ఏ. రాజేంద్రప్రసాద్ పాల్గొని వారు మాట్లాడుతూ రెండువేల సంవత్సరాల క్రితం డిసెంబర్ 24న అర్ధరాత్రి దాటిన తర్వాత జీసస్ జన్మించాడని ప్రతి సంవత్సరం 25 వ తేదీన క్రిస్మస్ పండుగను జరుపుకుంటారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచ ప్రజల పాప పరిహారం కొరకు యేసు జన్మించినారని డిసెంబర్ మాసం అంటేనే క్రిస్మస్ గుర్తుకు వస్తుందన్నారు. ఈ మాసం అంతా కూడా ప్రతి ఒక్కరూ ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. మనదేశం లో కూడ ప్రతి ఒక్కరు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చక్కటి వేషధారణతో చేసిన నృత్యములు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా స్థానిక ఫాదర్ కార్తీక్, స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ ఇన్నమ్మ, స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ సామ్రాజ్యం, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెలలోచేసే లేప్రోసి సర్వేకు అదనంగా డబ్బులు చెల్లించాలి





**బెల్లంపల్లి డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణలోని తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా,డిసెంబర్ లో చేసే లేప్రసి సర్వేకు అదనంగా డబ్బులు చెల్లించాలని గతంలో పెండింగ్ లో ఉన్న లేప్రోసి ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలని ఫిక్స్ వేతనం రూల్ 18000 చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కారించాలని కోరుతూ..మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శంషాద్ నగర్ పిఎస్ కాడ ధర్నా నిరసన చేయడం జరిగింది.అదేవిధంగా తాళ్ల గురిజాల పిఎస్ వద్ద ధర్నా నిరసన చేసి మెమోరడం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు చల్లూరి దేవదాస్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో లేప్రసి సర్వే చెయ్యాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆరోగ్య శాఖ అధికారులు ఆశాలను ఆదేశిస్తున్నారన్నారు.ప్రజలకు సేవలు అందించడానికి ఆశ వర్కర్లు నిరంతరం సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నామన్నారు.కానీ వస్తున్న సమస్య ఏంటంటే లేప్రసి సర్వేకు అదనంగా డబ్బులు చెల్లిస్తారా లేదా అనేది అత్యధిక జిల్లాలలో మెడికల్ అధికారులు సర్వేకు సంబంధించిన అదనపు డబ్బులపైన స్పష్టత ఇవ్వట్లేదు సర్వేకు డబ్బులు లేవని అంటున్నారన్నారు.కొన్ని జిల్లాలలో మాకు డబ్బులు చెల్లించాలని పైనుండి ఆదేశాలు రాలేదని అధికారులు అంటున్నారు.మరికొన్ని జిల్లాలలో మీరైతే సర్వే చేయండి తర్వాత చూస్తామని అంటున్నారన్నారు.ఒక్కొక్క జిల్లాలలో ఒక్కొక్క రకంగా జిల్లా అధికారులు స్పష్టత లేని సమాధానాలు చెబుతున్నారు.దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు ప్రతి సంవత్సరం లేప్రసి సర్వే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇదేవిధంగా ఆశలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అదనపు డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేయాలని చూస్తున్నదని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత సంవత్సరంలో లేప్రతి సర్వేకు అదనపు డబ్బులు చెల్లింపు కోసం పెద్ద పోరాటమే చేయవలసి వచ్చిందన్నారు.పోరాటం సందర్భంగా లేప్రసి సర్వేకు ఆధారంగా డబ్బులు చెల్లిస్తామని అంతకుముందు పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లిస్తామని రాష్ట్ర అధికారులు గతంలో హామీ ఇచ్చారు.ఇప్పుడు ఈ అంశాలను భిన్నంగా మళ్ళీ సమస్యలను సృష్టించడం ఆశలను గందరగోళం చేయడం సమంజసం కాదు డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏం. భాగ్యలక్ష్మి,డి.సంధ్య,బి.లత,ఏం. రాజేశ్వరి,ఏ.లావణ్య,టి.మాణిక్యం, ఐ. పరమేశ్వరి,ఈ.స్వరూప రాణి,ఓ.లత,జి. రేణుక సిహెచ్ భాగ్యలక్ష్మి కే రేణుక కే గంగారాణి,ఎం.పద్మ,ఎస్.కె.రజియా, ఎస్. శ్యామల,ఆర్.సుజాత,జి.అరుణ,తాళ్ల గురజాల పిఎస్ వద్ద నిరసన తెలియజేశారు పాల్గొన్నవారు పుష్ప రాజమణి,నాగలక్ష్మి,అనిత,రాజేశ్వరి, మమత,లీల,నర్మదా,భాగ్యక్క, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో సర్కారు వైఫల్యం





-రెండేళ్లలో ప్రభుత్వం చేసింది శూన్యం

-పాలకుల ప్రకటనలే తప్ప పరిష్కారం లేదు

-జర్నలిస్టులకు అన్యాయం చేసే జీవోలెందుకు?

-అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడక

-జీవోను వెంటనే సవరించాలి

-కొత్త అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలి

-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

**సూర్యాపేట, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్లలో జర్నలిస్టులకు చేసిన మేలు శూన్యమని అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రెండేళ్ల తర్వాత ప్రభుత్వం ఆగమేఘాల మీద జారీ చేసిన అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడకగా ఉందని అన్నారు. అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252 జర్నలిస్టులకు అన్యాయం చేసేదిగా ఉందని,జర్నలిస్టులకు అన్యాయం చేసే ఇలాంటి జీవోలెందుకని ప్రశ్నించారు. ఈ జీవోను వెంటనే సమీక్షించి సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో ద్వారా కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు జరుగుతుందని, మెజారిటీ జర్నలిస్టులకు, ముఖ్యంగా చిన్న పత్రికల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో ద్వారా ప్రభుత్వం చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239కు ఈ జీవోకు పెద్ద తేడా ఏమీ లేదని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చిన్న, మధ్య తరహా పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా రూల్స్ తయారు చేశారని దుయ్యబట్టారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని, లేదంటే పూర్తిగా సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చ రెండేండ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. విభిన్న ప్రకటనలతో రెండేళ్లుగా జర్నలిస్టులను అయోమయానికి గురిచేశారని, కమిటీల పేరుతో సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేశారని అన్నారు. జర్నలిస్టులను మభ్యపెట్టేందుకు తప్పుడు ప్రకటనలు చేయడం సరైంది కాదని, ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించకపోవడం శోచనీయమని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే హామీ నుంచి తప్పించుకుంటున్నదని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం తగదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న జర్నలిస్టుల పెన్షన్ స్కీం, మన రాష్ట్రంలో అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పత్రికలు మరింత చితికిపోతున్నాయని, అడ్వర్టయిజ్మెంట్లు లేక, రావాల్సిన బిల్లులు రాక పత్రికలు మనుగడ సాగించలేకపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల ఒకటో తేదీన రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట తాము ధర్నా చేయడం వల్ల ఆగమేఘాల మీద అక్రెడిటేషన్ల జీవో జారీ చేసిందని, మిగతా సమస్యలపై ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. ఫెడరేషన్ జిల్లా మాజీ కార్యదర్శి పాల్వాయి జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అడ్ హాక్ కమిటీ ఏర్పాటు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా అడ్ హాక్ కమిటీ ఏర్పడింది. కమిటీ అధ్యక్షుడిగా పాల్వాయి జానయ్య , కో-కన్వీనర్లుగా ముషం హరి, లింగాల సాయి, శ్రీరాముల కృష్ణ, దోరేపల్లి శ్రీనివాస్, తాందారుపల్లి శ్రీనివాస్, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్ (ప్రభు), ఒగ్గు సోమన్న, కొంగల సతీష్, షేక్ నజీర్, వంగాల వెంకన్న తదితరులు నియమితులయ్యారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సభ్యత్వ నమోదు, జిల్లా మహాసభలు జరుగుతాయని ఫెడరేషన వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు.

# 5.లక్షల చేప పిల్లలను నీటిలో వదిలిన : కాంగ్రెస్ శ్రేణులు...!

మత్స్య శాఖ నుండి పంపిణీ చేసిన 5 లక్షల చేప పిల్లలను చెరువులో వదిలిన పలు నాయకులు...

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**త్రిపురారం మండలం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామంలోనీ చిన్న చెరువు,పెద్ద చెరువులో జిల్లా మత్స్య శాఖ నుండి పంపిణీ చేసిన 5 లక్షల చేప పిల్లలను ఐ.ఎన్.టి.యు.సి నల్గొండ జిల్లా జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, తుమ్మడం ఎఫ్డిఓ మారయ్య,సొసైటీ చైర్మన్ సింగం ముత్తయ్య,వదిలారు.. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పథకం అమోఘమని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ అంబటి రాము, సొసైటీ కార్యదర్శి అంబటి సైదులు, సొసైటీ ఉపాధ్యక్షులు అంబటి లక్ష్మి నారాయణ, డైరెక్టర్ సింగం ముత్తయ్య, సిహెచ్ దుర్గయ్య, సిహెచ్ సోమయ్య, నాయిని సంతోష్,సింగం నర్సయ్య, జి.సూరయ్య,కిషోర్,మధు తదితరులు పాల్గొన్నారు...

# ఆదర్శ అంకాపూర్ గ్రామాన్ని-మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతా



-నాకు ఎన్నికల్లో ప్రత్యార్థులే -రాజకీయ శత్రువులు లేరు..

-అన్ని పార్టీల నాయకులు నాకు సోదరులే..

-సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి..

-భారీ మెజారిటీతో గెలిపించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు..

-సర్పంచ్ అంక్సాపూర్ దేవేందర్ రెడ్డి..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలంలోని అంకాపూర్ గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించి, మరింత బాధ్యతలను పెంచారని గ్రామస్తులకు సర్పంచ్ దేవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ నాకు ఎన్నికల్లో ప్రత్యార్థులే తప్ప, రాజకీయ శత్రువులు లేరని దేవేందర్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులందరూ సోదరులే అన్నారు. గ్రామస్తులు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కంకణ బద్దుడినై పనిచేసి పుట్టిన భూమి రుణాన్ని చేర్చుకుంటానన్నారు. అన్ని పార్టీల నాయకులు కలిసి వచ్చి సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఆదర్శ అంకాపూర్ గ్రామాన్ని, మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం అన్నారు. అంకాపూర్ గ్రామం రాజకీయాలకు చైతన్య గ్రామమని, గ్రామంలో పగ, ద్వేషం, ప్రతికారులకు, తావివ్వకుండా ఇతర గ్రామాలు చెప్పుకునే విధంగా అంకాపూర్ గ్రామాన్ని తీర్చిదిద్దుకుందామన్నారు.

# నిరాశ్రాయులకు, అభాగ్యులకు, బిక్షాటకులకు బెడ్ షీట్లు, పండ్ల పంపిణీ చేసిన తిలక్ యూత్ అసోసియేషన్





**ఆలేరు డిసెంబర్ 23. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన తిలక్ యూత్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం నాడు రోడ్డుపై ఉన్న నిరాశ్రయులకు, అభాగ్యులకు, బిక్షాటకులకు చలి నుండి రక్షించుకునేందుకు బెడ్ షీట్లు, ఆకలి నుండి విరమణ పొందేందుకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ యూత్ అధ్యక్షులు కూతురు శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ప్రస్తుత శీతాకాలంలో చలి తీవ్రత ఎక్కువ ఉండడంతో పలువురు ఇబ్బందులు పడుతున్న విషయం స్వయంగా పరిశీలించిన మా సభ్యుల కోరిక మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్దూరి రవికుమార్, ప్రధాన కార్యదర్శి మద్దెల రఘుపతి, సహాయ కార్యదర్శి చెక్క రాజు, కోశాధికారి మెతుకు రంజిత్, కార్యనిర్వాహక సభ్యులు మెతుకు సురేష్, బెదరకోట రోహిత్, తదితరులు పాల్గొన్నారు....

# సకాలంలో నట్టల నివారణ మందు వేయాలి...!

గుండ్రపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ కాసాల వెంకట్ రెడ్డి



**నల్గొండ జిల్లా ప్రతినిధి చండూరు మండలం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** గొర్రెలకు, మేకలకు క్రమం తప్పకుండా ప్రతిపల్లెన పశువైద్య సిబ్బంది సకాలంలో నట్టల నివారణ మందు వేయాలని కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు, గుండ్రపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ కాసాల వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో జీవాలకు నట్టల మందు వేయడంలో తీవ్ర ఆలస్యం జరుగుతోందని, జీవాలు రోగాల బారిన పడకుండా పశువర్ధక శాఖ అధికారులు సకాలంలో స్పందించాలన్నారు..

# గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన పలువురిని సన్మానించిన క్యామ



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను మంగళవారం నాడు భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేష్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన పలువురిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన పలువురి తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో ఆశా వర్కర్ల ధర్నా...!



**చండూరు మండలం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** గతంలో చేసిన లెప్రసీ సర్వే వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు స్థానిక పీహెచ్సీ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. పాత బకాయిలు ఇవ్వకుండానే మళ్లీ సర్వే చేయాలని ప్రభుత్వం ఒత్తిడి చేయడం సరికాదని వారు మండిపడ్డారు. తమ సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ మాస రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ నిరసనలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు..

# చెంద్రబాను విమర్శించే నైతిక హక్కు కేసీఆర్ కు లేదు:టీడిపి,టీ.మనిరామ్ సింగ్




**బెల్లంపల్లి డిసెంబర్ 23(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.డిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ప్రెస్మీట్లో గోదావరి కృష్ణ తదితర ప్రాజెక్టులపై ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు జలదోపిడి చేస్తున్నారని తెలంగాణ వాటి నీళ్లు ఆంధ్రకు ఎత్తుకెళుతున్నారని జలదోపిడీ చేస్తున్నారు అని ప్రాంతీయ విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తూ తెలుగుదేశం పార్టీపై అర్ధరహితమైనటువంటి ఆరోపణలు చేయడం మానుకోవాలని టిడిపి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.మణి రామ్ సింగ్ ఖండించారు. ఈ కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ప్రచారాలు చేసి అదే అబద్ధపు ప్రచారా లు చేసి కెసిఆర్ అధికారంలోకి వచ్చారన్నారు.మీరు గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మనిషికి మూడు ఎకరాల స్థలం ఇస్తానని ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని సింగరేణి బొందల గడ్డగా కానివ్వనని ఓపెన్ కాస్టకు వ్యతిరేకమని ఓపెన్ కాస్ట్ చేస్తే దంపరులకు అడ్డంగా పడుకుంటానని కాలేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరం ప్రాజెక్టుగా కట్టి మీ కూతురైన కవిత ఫోన్ టాపింగ్ తో సహా మీ మంత్రులై కూడా ప్రతిపక్ష నాయకుల ఫోన్ టాపింగ్ చేసినటువంటి మీరు మచ్చలేని మా తెలుగుదేశం పార్టీ అధినేతను ఎలాంటి నైతిక హక్కు మీకు లేదని విమర్శించారు.మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్లి కుర్చీ వేసుకుని ప్రాజెక్టులను పూర్తి చేస్తానని 10 సంవత్సరములు అధికారంలో ఉండి ఎందుకు చేయలేదు, కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో కోట్లు రూపాయలు చేతులు మారాయని మీ కూతురు దుమ్మెత్తి పోస్తుంటే వాటికి సమాధానం చెప్పలేక అధికారం పోయినాక రెండు సంవత్సరాలు ఫామోజుల్లో పడుకుని మరలా ప్రజల్లో భావిద్యోగాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు.రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు అవుతున్న ఇంకా సిబిఎన్ ని విమర్శించడం ఎంతవరకు సమంజసం అన్నారు. విశాఖపట్నంలో చంద్రబాబు ప్రభుత్వం పరిశ్రమల కోసం అమరావతి రాజధాని నిర్మాణం ఎంఓయు చేసుకున్న వాటిలో ఆ టెండర్లలో పేర్లు కూడా ఉన్నాయని కెసిఆర్ మాట్లాడారు. అలాంటి బినామీ పేర్లతో మీ మిత్రుడు జగన్మోహన్ రెడ్డి హయాంలోనే జరిగాయని కెసిఆర్ కు గుర్తు చేస్తున్నామన్నారు.ఫామ్ హౌస్ కే పరిమితమైన కెసిఆర్ బయటకి వచ్చి నిరంతరం ప్రజల కోసం కష్టపడి ఎన్ని తుఫానులు వచ్చినా అతలాకుతలమైన ప్రజల్లో వెంట నేనున్నానని నిరంతరం ప్రజల కోసం కష్టపడే విజన్ చరిత్ర కలిగి ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ని విమర్శించే ముందు నీ గత చరిత్ర తెలుసుకోవాలని మాట్లాడాలని తెలియజేస్తున్నామన్నారు.లేకపోతే నీకే ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరికి వస్తున్నాయని తెలియజేస్తున్నాం. ఈ సమావేశంలో నాయకులు టి.మణి రామ్ సింగ్ టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు,టిడిపి పట్టణ అధ్యక్షులు ఓ.జీవరత్నం,పట్టణ ప్రధాన కార్యదర్శి గద్దల నారాయణ,ఎస్సీఎన్యు ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య,సిహెచ్ రమేష్,ఎండి.హసన్,తిరుపతి,ఎస్.ఎస్ పాండే,ఓదేలు,మాదాసి గోపాల్,బి. సత్యనారాయణ,హరిబాబు, గోమాస వెంకటేష్,జి.రాజన్,ఎం.రాజయ్య తదితరులు పాల్గొన్నారు...

# గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం సహాయ సహకారాలు అందిస్తుంది









మంత్రి, ప్రభుత్వ విప్, ఎంపీ, ఎమ్మెల్యేల హామీ....

**యాదగిరిగుట్ట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎస్సీ, ఎస్టి, మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు హామీ ఇచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో ఆలేరు నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్ లకు, ఉపసర్పంచ్ లకు, వార్డు సభ్యులకు సన్మాన సభ ఏర్పాటు చేసి మెమోటో,లక్ష్మీ నరసింహ స్వామి వారి కండువా, లడ్డు ప్రసాదలను అందజేశారు. ముందుగా వారు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సర్పంచులకు ఘన సన్మానం చేశారు. ముందుగా యాదగిరిగుట్ట పట్టణంలోని గోశాల వద్ద నుండి సుమారు 2000 మందితో భారీ ర్యాలీ నిర్వహించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్నారు. ప్రజల విశ్వాసంతో ఎన్నికైన సర్పంచ్లందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు, గ్రామ స్థాయి పాలన బలపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా సర్పంచ్లు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని మరింత బలపర్చాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం పట్ల ఎప్పుడూ నిబద్ధతతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు, ప్రజల అవసరాలను తెలుసుకొని వాటికి పరిష్కారాలు చూపడమే పార్టీ విధానమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బంధు శోభారాణి ప్రభాకర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూభారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో




**బెల్లంపల్లి డిసెంబర్ 23(అఖండ భూమి న్యూస):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి కేంద్ర ప్రభుత్వము మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తూట్లు పొడిచి మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ వికసిత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గర్ అండ్ అజీవిక మిషన్ విబిజిరామ్జి గా మార్చుడాన్ని వ్యతిరేకిస్తూ మహాత్మా గాంధీ కూడలి వద్ద రాస్తారోకో ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్,పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ...ఈ దేశంలో పేద ప్రజలు చేయడానికి పనులు లేక జీవించడానికి తిండి లేక అనేకమంది ఆకలి చావులకు గురైనారన్నారు.ప్రజల ఆకలి మరణాలకు స్వస్తి పలకాలని వారు జీవించడానికి పనులు కల్పించాలని 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు నాయకులు పార్లమెంట్లో మాట్లాడి ప్రభుత్వాన్ని ఒప్పించి మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగినదన్నారు.ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం ద్వారా ఈ పథకము ప్రవేశపెట్టినారు.ఈ పథకాన్ని చాలామంది పేద ప్రజలు ఉపయోగించుకుంటున్నారు. దీనివలన ఎంతోమంది ఆకలి చావుల నుండి రక్షించబడినారని గుర్తు చేసారు.అట్టి పథకానికి ప్రస్తుతం ఉన్న బిజెపి ప్రభుత్వం మోడీ ప్రధానమంత్రి ఈ పథకానికి తూట్లు పొడుస్తూ ఈ పథకాన్ని నిర్వీర్యాపరిచి కొత్త పేరుతో పథకాన్ని తీసుకువచ్చి పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు.ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటు చేస్తూ సంపన్నులను ఇంకా సంపన్నులు చేస్తూ ప్రజా కంటక ప్రభుత్వముగా మారిపోయినది.అందువల్ల ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితంగా ప్రజా ఉద్యమాలు చేయవలసిన అవసరం ఉన్నదన్నారు. కేంద్ర ప్రభుత్వము తీసుక వచ్చిన ఈ కొత్త పథకాన్ని రద్దు పరుస్తూ పాత పథకమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఇదే పేరుతో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిలు బొంతల లక్ష్మీనారాయణ,కొండు బానేష్ జిల్లా సమితి సభ్యులు తిలక్ అంబేద్కర్, డిఆర్ శ్రీధర్,రత్నం రాజం,బికేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్కెపల్లి బాపు,జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాడి పోశం,నాయకులు బొంకూర్ రామచందర్,బియ్యాల ఉపేందర్,దాగం రాజలింగు, ప్రహల్లాద,కృషింగు హనుమంతు,పులి శంకర్,మహేందర్ రెడ్డి,సుధాకర్,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## సహకార సంఘాల ఎన్నికల రద్దుకు ప్రభుత్వం నిర్ణయం



**హైదరాబాద్ డిసెంబర్ 23. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కు ఎన్నికలు రద్దు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతుంది. కర్ణాటక రాష్ట్రం తరహాలో నామినేటెడ్ పద్ధతిలోనే పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో 100% పదవులు కాంగ్రెస్ కార్యకర్తలకే దక్కనున్నాయి. ఎన్నికల ఖర్చు సైతం ఎన్నికలనుంది. ఎస్సీ, ఎస్టి, బిసిలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం పై త్వరలో అసెంబ్లీలో చర్చించి, తుది నిర్ణయం ప్రభుత్వం వెల్లడించనున్నట్లు ఊహాకణాలు....

## పాత గుట్టలో సాంప్రదాయంగా కొనసాగుతున్న ధనుర్మాస వేడుకలు



**యాదగిరిగుట్ట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** ధనుర్మాస వేడుకలను పురస్కరించుకొని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం (పాత గుట్టలో) మంగళవారం నాడు ధనుర్మాస వేడుకలు సాంప్రదాయబద్ధంగా కొనసాగాయి. ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యులు, ఇతర అర్చక బృందం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో వేకువ జామున ఆలయానికి వచ్చి ధనుర్మాస వేడుకలలో పాల్గొన్నారు. ఉప ప్రధానార్చకులు మాధవాచార్యులు 8వ పాశురం చదివి భక్తులకు వినిపించారు. అండాల్ తల్లి చెప్పిన ఎనిమిదవ పాశురంలో శ్రీకృష్ణ భగవానుని అనుగ్రహ విశేషాన్ని సంపాదించిన ఒక పరిపూర్ణురాలైన గోపిక తెల్లవారిపోయినను ఇంకా లేవలేదని గమనించి ఆమెను లేచిన వారందరితో కలిసి గోదాదేవి మేలుకొలుపుతున్నదని ఎనిమిదవ పాశురంలో ఉన్నట్లు ఈ సందర్భంగా వివరించారు. ్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగ చిలుక రాజానర్సు నియామకం




**బెల్లంపల్లి డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియామక పత్రాన్ని తీసుకొన్న సందర్భంగా,ఎస్సి,ఎస్టీ అట్రాసిటీవిజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిలుక రాజానర్సు మాట్లాడుతూ...నన్ను మంచిర్యాల జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అలాగే అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమించిన మన ప్రజా ప్రభుత్వనికి,అలాగే మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.నేను చేస్తున్న సామాజిక ఉద్యమాలు,సమాజ సేవ కర్యక్రమాలు గుర్తించి నన్ను మంచిర్యాల జిల్లా ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు నియమించిన మంచిర్యాల జిల్లా పరిపాలన అధికారి కలెక్టర్ కు నా యొక్క హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అలాగే ఎస్సి ఈడి గా చాతరాజుల దుర్గ ప్రసాద్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలన్నారు.అదే విధంగా నా మీద నమ్మకంతో నాకు ఈ ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన బెల్లంపల్లి నియోజక వర్గ శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ముక్యంగా ఈ నియామకం నా పైన మరింత బాధ్యతను పెంచింది.ఈ యొక్క బాధ్యతను నేను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తానని తెలియజేస్తున్నానన్నారు.ఈ ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గా మన జిల్లాలో ఎస్సి ఎస్టీ లు ఎదుర్కుంటున్న అక్రమ భూకబ్జా వారి పైన జరుగుతున్న దాడులు,కుల వివక్ష లాంటి అన్ని సమస్యలను రాజ్యాంగ బద్దంగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకునివెళ్లి,ఆ సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేస్తున్నానన్నారు...

## పెండింగ్ స్కాలర్షిప్ల విడుదల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి

ఎమ్మెల్సీ కవితకు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకుల వినతిపత్రం...




**ఆలేరు డిసెంబర్ 22.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మంగళవారం నాడు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆలేరులో ఆమెను కలిసి వినతిపత్రం అందజేసిన అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, లను వెంటనే విడుదల చేసేందుకు కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆమె ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## కారులకు దుస్తుల కోసం ఆర్థిక సహాయం అందజేసిన రామచంద్రారెడ్డి....



**రాజపేట డిసెంబర్ 23. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చెల్లూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు క్రీడలలో ధరించే దుస్తుల కు కావలసిన 29వేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంతకు ఎన్నారై, కేకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంచర్ల రామచంద్రారెడ్డి మంగళవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన వనరుల ఏర్పాటు కోసం తనవంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. చల్లూరు పాఠశాల విద్యార్థులు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొంది గ్రామానికి పేరు ప్రత్యతలు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బింగి శ్రీనివాస్, శ్రీపతి శ్రీనివాసరెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం కటకం నాందేవ్, కీసరి రమేష్, సారంగపాణి, కృష్ణవేణి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు కాలేదు...



అవాస్తవాలను ప్రజలు నమ్మొద్దు...

మంత్రి సీతక్క....

**హైదరాబాద్ డిసెంబర్ 23. (అఖండభూమి న్యూస్):** ఉప సర్పంచ్ల చెక్ పవర్ రద్దు పై జరుగుతున్న దుష్టచలాన్ని మంత్రి సీతక్క ఖండించారు. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఉపసర్పంచుల అధికారుల విషయంలో వస్తున్న వార్తలను కేవలం దుష్ప్రచారాలు మాత్రమేందని కొట్టి పారేశారు. సామాజిక మాధ్యమాలు, వేదికలలో వస్తున్న అవాస్తవాలను ప్రజలు, ప్రజా ప్రతినిధులు గమనించి, దుష్ట చరణం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు...

## నారాయణపూర్ సర్పంచ్ ను సన్మానించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రశాంత్ రెడ్డి....



**బచ్చన్నపేట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని నారాయణపూర్ సర్పంచ్ గా కాంగ్రెస్ మద్దతుతో విజయం సాధించిన పరిద్య స్వప్న శ్రీనివాస్ ను మంగళవారం నాడు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరు ప్రశాంత్ రెడ్డి ఘట్కేసర్ లోని కెసిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో కలిసిన సర్పంచ్ స్వప్న శ్రీనివాసులు అభినందించి, శాలువాలతో సన్మానించారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కోసం తన వంతుగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు తండ్రి మృతి

– నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**బూర్గంపాడు, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు గ్రామ పంచాయితి సర్పంచ్ మందా నాగరాజు తండ్రి మందా వెంకటి మంగళవారం సాయంత్రం 3:30 నిమిషాలకు అనారోగ్య కారణంతో మృతి చెందారు.పార్థివ దేహం సందర్శించి పూలమాలు వేసిన మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహిమద్ ఖాన్,బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్,కాంగ్రెస్ నాయకులు తిరుపతి చంటి మరియు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ కమిటీ ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## దొనలంక గ్రామంలో తాగునీటి బోరు ప్రారంభం
## ప్రజలకు తాగునీటి ఎద్దడి నుంచి విముక్తి



**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవిపట్నం మండలం పరిధిలోని పాముగండి పంచాయతీ దొనలంక గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా చర్యలు ప్రారంభమయ్యాయి. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామానికి తాగునీటి బోరు ఏర్పాటు పనులను ఈరోజు సర్పంచ్ కోట్ల శివ రెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సదుపాయం లేకపోవడంతో ఇప్పటివరకు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సర్పంచ్ చొరవతో చేపట్టిన ఈ బోరు పనులు గ్రామస్తులకు ఊరటనిచ్చాయని స్థానికులు తెలిపారు. ఈ బోరు పూర్తయితే దొనలంక గ్రామ ప్రజలకు తాగునీటి ఎద్దడి పూర్తిగా తొలగిపోనుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, తమ సమస్యను గుర్తించి తక్షణమే స్పందించిన సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా ఇలాంటి చర్యలు మరింత కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట్ల శివ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, వార్డు మెంబర్ కుండ్ల వెంకటేశ్వర్లు రెడ్డి, వార్డు మెంబర్ కారం గంగరాజు దొర, గ్రామ పెద్ద కర్రీ లింగ రెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రంపచోడవరం డివిజన్ కేంద్రంలో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు ఘనంగా నిర్వహణ





**రంపచోడవరం, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ కేంద్రంలో స్థానికంగా పనిచేస్తున్న విశ్వహిందూ పరిషత్ గిరిజన వికాస అప్పర్ ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత శ్లోకముల కంఠస్థ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. భారతీయ సంస్కృతి, ధార్మిక విలువలు, నైతిక బోధనలను బాలబాలికల్లో పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యావేత్తలు, తల్లిదండ్రుల నుండి ప్రశంసలు అందుకుంది. విద్యార్థులు భగవద్గీతలోని శ్లోకాలను స్పష్టమైన ఉచ్చారణతో, భావార్థాన్ని గ్రహిస్తూ కంఠస్థంగా పఠించడం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ స్కూల్ కరస్పాండెంట్ భావన్నారాయణ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు, వెదురు నగరం పాఠశాల సిబ్బంది, రంపచోడవరం పాఠశాల సిబ్బంది, స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, అలాగే వి.హెచ్.పి. కార్యవర్గ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినులు, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో పాటు సాంస్కృతిక అవగాహనను మరింతగా పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు.

## టైక్వాండోలో ప్రతిభ చాటిన సన్ షైన్ విద్యార్థి...!

విద్యార్థిని అభినందించిన: కోడి వెంకన్న

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**చండూరు మండలం డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** టైక్వాండోలో బ్లాక్ బెల్ట్ టెస్ట్ నేషనల్ సెమినార్ లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సెమినార్ బెస్ట్ పార్టిసిపెంట్ అవార్డు పొందిన వెంకట సాయిని సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, అభినందిస్తూ మెమొంటోని బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఇండియన్ ఒలంపిక్ టైక్వాండో కమిటీ అడ్వైజర్ అయిన లి యాంగ్ యుంగ్ సమక్షంలో ప్రతిభ కనబరచడం గొప్ప విషయమని టైక్వాండో ద్వారా దేహదారుఢ్యం, మానసిక సంసిద్ధతను పెంపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ రవికాంత్, వినయ్, లతీఫ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభువైన ఏసుక్రీస్తును నీ సొంత రక్షకుడిగా అంగీకరించినప్పుడే నిజమైన క్రిస్మస్

బ్రదర్ వెంకట్ రాజ్ పాల్

డి.సత్యపాల్ వరలక్ష్మీ











**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం మండలం లోని కోమలి గ్రామంలో ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చి యూత్ వారు సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు ఈ సందర్భంగా దైవజనులు డి.సత్యపాల్ వరలక్ష్మీ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే మనమందరంనూతన వస్త్రాలు ధరించి చర్చిలకు రావడం కాదు ఇంటికి రంగులు వేయడం గృహాలకు విద్యుత్ దీపాలు అలంకరించి క్రిస్మస్ స్టార్స్ ఏర్పాటు చేయడం బంధుమిత్రులు స్నేహితులు ఆహ్వానించడం క్రిస్మస్ కాదు ఏసుక్రీస్తును నీ సొంత రక్షకుడిగా అంగీకరించి పాత జీవితాన్ని పూర్తిగా విడిచిపెట్టి ఆయనే ఈ లోక రక్షకుడిగా అంగీకరించి నీ జీవితంలోకి మీ కుటుంబంలోకిఆహ్వానించడం క్రీస్తేసుకు కలిగిన మనసును ఆయన స్వభావమును కలిగి ఉండడమే మనకు నిజమైన క్రిస్మస్ పండుగని తెలిపారు చిన్నారులు యవనస్తులు ప్రదర్శించిన స్కిట్స్ నాటికలు సంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి ఈ కార్యక్రమంలో బ్రదర్ వెంకట్ రాజ్ పాల్ దైవజనులు డి.సత్యపాల్ వరలక్ష్మీ యవనస్తులు సంఘపెద్దలు స్త్రీల సమాజం (సంఘస్తులు) గ్రామ ప్రజలు పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నూతన గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలి
## గంగవరం లో గిరిజన, రైతుకూలీల ధర్నా





**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం, పేదల వలసలను మరింతగా పెంచేలా రూపొందించిన కేంద్ర ప్రభుత్వ నూతన గ్రామీణ ఉపాధి హామీ చట్టం 'వికసిత్ భారత్ గ్యారంటీ ఆఫ్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ' (వీబీజీ రామ్ జీ) ను వెంటనే ఉపసంహరించాలని, మెరుగైన సవరణలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీ నరేగా) ను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏజెన్సీ గిరిజన సంఘం, రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) నాయకత్వంలో ఈ రోజు గంగవరం లో భారీ ధర్నా నిర్వహించారు. ముందుగా గంగవరం వై జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ఊరేగింపు చేపట్టారు. ఈ ఊరేగింపులో నూతన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని, పాత ఎంజీ నరేగా చట్టాన్ని కొనసాగించాలని నినాదాలు మోగించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు, కొండమొదలు గ్రామ సర్పంచ్ వేట్ల విజయ, అలాగే సంఘ నాయకులు వి. సత్యనారాయణ ప్రసంగించారు. వారు మాట్లాడుతూ, ఎంజీ నరేగా చట్టానికి పేరు మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఆఫ్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్%--%గ్రామీణగా తీసుకురావడమే కాకుండా, ఈ చట్టాన్ని బలహీనపరిచేలా కొన్ని సవరణలతో కేంద్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదీన పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లును ప్రవేశపెట్టిందని తెలిపారు. విపక్షాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా, సరైన చర్చకు అవకాశం ఇవ్వకుండానే 18వ తేదీన ఈ బిల్లును చట్టంగా మార్చడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. ప్రకటిత లక్ష్యాలను పూర్తిగా సాధించలేకపోయినా, అనేక లోపాలు, అవకతవకలు ఉన్నప్పటికీ ఎంజీ నరేగా పథకం గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు కొంతమేర ఉపశమనం కలిగిస్తోందని పేర్కొన్నారు. అయితే కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని కూడా నిర్వీర్యం చేసే దిశగా చర్యలు చేపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఉపాధి హామీ పథకంలో వేతన వ్యయాన్ని 90 శాతం కేంద్ర ప్రభుత్వం, 10 శాతం రాష్ట్రాలు భరిస్తుండగా, నూతన చట్టంలో కేంద్రం కేవలం 60 శాతం మాత్రమే భరిస్తామంటూ, మిగిలిన భారాన్ని రాష్ట్రాలపై మోపుతోందని విమర్శించారు. అంతేకాక రాష్ట్రాలు స్వయంగా చేపట్టే పనులపై కూడా కేంద్రం నియంత్రణ విధిస్తూ రాష్ట్రాల అధికారాలను హరించుకుంటోందని ఆరోపించారు. గ్రామీణ పేదలకు భూమిపై హక్కులు కల్పించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు నిర్ధారించాలని, గ్రామీణ ఉత్పత్తులపై ఆధారపడిన వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించి శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ లక్ష్యాల సాధన కోసం ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతవరకు పాత ఎంజీ నరేగా చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని, ఉపాధి కూలీ వేతనాన్ని రోజుకు 600 రూపాయలకు పెంచాలని, పని దినాలను 200 రోజులకు పెంచాలని, దేశవ్యాప్తంగా ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన కోట్లాది రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నూతన ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తమ డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, "మీ డిమాండ్లను జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది ప్రజలు పాల్గొనగా, సంఘ నాయకులు వి. శ్రీరాములు, వంజం రాజు, కడబాల రామిరెడ్డి, ఇళ్ల రాంబాబు, నడిపూడి చిన్న పాపారావు, సంజీవరెడ్డి, బాడిస ముత్తయ్య, కొవ్వాసి చిట్టబ్బాయి తదితరులు నాయకత్వం వహించారు.

## శరభవరం బాలికల హాస్టల్‌లో డ్రైనేజీ సమస్య
## తీవ్రం తక్షణ చర్యలు చేపట్టాలి: పారా లీగల్ వాలంటీర్స్








**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం పరిధిలోని శరభవరం ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల హాస్టల్‌లో నెలకొన్న మౌలిక వసతుల లోపాలు విద్యార్థినుల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని పారా లీగల్ వాలంటీర్స్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ హాస్టల్‌లో ప్రస్తుతం 77 మంది విద్యార్థిన్లు విద్యనభ్యసిస్తున్నారు. హాస్టల్‌లో ఉపయోగించిన మురుగునీరు, వంట అనంతరం వెలువడే మురుగునీరు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో బయటకు వెళ్లక డ్రైనేజీలోనే నిలిచిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో పరిసర ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతూ, దోమలు విపరీతంగా పెరిగి సంక్రమణ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఏర్పడిందని వారు తెలిపారు. అదేవిధంగా ఉదయం నుండి సాయంత్రం వరకు కోతులు హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించి విద్యార్థినులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా హాస్టల్ ప్రహరీ చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అలాగే విద్యార్థినులు శారీరకంగా దృఢంగా ఎదగడానికి ఆటస్థలం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ అంశాలను పారా లీగల్ వాలంటీర్స్ ఈరోజు నిర్వహించిన "బాల్య వివాహాలు చట్ట విరుద్ధం" అనే అంశంపై జరిగిన న్యాయ అవగాహన సదస్సులో ప్రస్తావించారు. బాలికల ఆరోగ్యం, భద్రత, విద్య పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేస్తూ, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి హాస్టల్‌లో నిలిచిపోయిన మురుగునీరు బయటకు వెళ్లేలా సక్రమ డ్రైనేజీ వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేయాలని, విద్యార్థినుల ఆరోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవా అధికార సంస్థ, రంపచోడవరం ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్స్ తెల్లం శేఖర్, యలగాడ నాగేశ్వరరావు, కారం రామన్న దొర, సంబంధిత ఉపాధ్యాయురాలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మానవత్వానికి నిలువుటద్దం డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు





**ఆలమూరు, డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఆపదలో ఉన్నామంటే చాలు, నేనున్నానంటూ ముందుకొచ్చే ఉదార స్వభావి, ప్రముఖ సామాజిక సేవకులు ప్రభాకర్ రావు మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. విధి వంచించి, ప్రమాదంలో కాలు కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న ఒక పేద కుటుంబానికి అండగా నిలిచి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.?వివరాల్లోకి వెళ్తే రావులపాలెం ప్రాంతానికి చెందిన కముజు మురళి కృష్ణ? (26) అనే యువకుడు ప్రోక్లయిన్ ఆపరేటర్‌గా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించేవాడు. అయితే, ఒక ప్రమాదవశాత్తు అతని కుడి కాలును పూర్తిగా తొలగించాల్సి వచ్చింది. ఇంటికి పెద్ద దిక్కుగా ఉండి కుటుంబాన్ని సాకాల్సిన యువకుడు మంచాన పడటంతో, అతని తల్లిదండ్రులు కముజు శ్రీనివాస్, సుశీలలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. వైద్య ఖర్చులు, కుటుంబ పోషణ ఆ కుటుంబానికి భారంగా మారాయి.ఈ విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు వెంటనే స్పందించారు. ఎప్పుడూ సమాజ సేవలో ముందుండే ఆయన, ఆ యువకుడి పరిస్థితిని చూసి చలించిపోయి, ఆ కుటుంబానికి రూ.10,000/లు తక్షణ ఆర్థిక సాయం అందించారు.డాక్టర్ ప్రభాకర్ రావు కేవలం ఈ ఒక్క ఘటనలోనే కాకుండా, గతంలో కూడా ఎంతో మంది అభాగ్యులను, ఆపదలో ఉన్నవారిని ఆదుకొని వార్తల్లో నిలిచారు. "సమాజంలో కష్టాల్లో ఉన్నవారికి సాయం చేయడంలోనే అసలైన తృప్తి ఉంది" అనే తన ఉన్నతమైన ఆలోచనా విధానంతో ఆయన ముందుకు సాగుతున్నారు.ఆయన చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలపై స్థానికులు మరియు బాధితుడి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు లాంటి వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని, ఆయన సేవలు మరిందరికి స్ఫూర్తిదాయకమని కొనియాడుతున్నారు.

## ఆర్ అండ్ బి రహదారి పై గోడ కట్టి నిరసన తెలిపిన కూటమి నాయకులు



**పుల్లల చెరువు డిసెంబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలోని కాట వీరన్న చెరువు కట్టపై రహదారికి అడ్డంగా రాళ్ళతో గోడ లాగ నిర్మించి కూటమినాయకులు నిరసన తెలియచేశారు. కాటవీరన్న చెరువు కట్టపై డిబ్బలు,అక్రమ నిర్మాణాలకు సంబంధించి గతంలో కూటమి నాయకులు సంబంధించిన అధికారులకు అర్జీలు ఇవ్వటం జరిగిందని,గతంలోని కలెక్టర్ తమీమ్ హన్సరియ మండలంలోని తనికీలలలో భాగంగా రహదారి మీద డిబ్బలు,అక్రమ కట్టడాలు తొలగించాలని తెలిపిన ఎటువంటి స్పందన లేకపోవటంతో ,మరల కూటమి నాయకులు సంబంధించిన అధికారులకు అర్జీ ఇవ్వటం తో తూ తూ మంత్రంగా అధికారుల అండదండలతో డిబ్బలని,కొన్ని భంకులను తొలగించి రెండు,మూడు భట్టి కోట్లను తొలగించకపోవటంతో డిబ్బలు మరల ఏర్పాటు చేయటం జరిగింది దీనితో అసహనం చెందిన కూటమి నాయకులు మెయిన్ రహదారిపై అడ్డంగా గోడ కట్టటం జరిగింది దీనితో ట్రాఫిక్ అంతరాయం కలగడంతో పోలీసులు కలగ చేసుకొని మీ పరిష్కారాన్ని పరికరిస్తామని తెలపడంతో నిరసన విరమించారు... దీనితో ఎంపిడిఓ మరియదాసు ఈ విషయాన్ని కలుగచేసుకొని ఇన్చార్జి సెక్రెటరీ ఆత్మనంద నాయుడు,పోలిష్ సిబ్బంది, కరెంట్ సిబ్బంది,ఇరిగేషన్ శాఖ అధికారులను సమస్య దగ్గరకు పంపించి వెంటనే పరిష్కారం చేయమణి తెలపటం తో కట్టమీద ఉన్న బట్టి బంకు యజమానులు బంకులు తీసివేయడానికి బుధవారం సాయంత్రం వరకు అవకాశం ఇవ్వాలని కోరడంతో అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు...